1 St Year Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF PEN RK

సంపుటి : 3 సంచిక : 47 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 17 ఫిబ్రవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు,నెల్లూరు

VOLUME : 03 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE,NELLORE Tuesday 17 February 2026 PAGES : 8 PRICE : 3/-

## ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్... ఏపీ వ్యవసాయంలో టెక్నాలజీని చూసి ఆశ్చర్యం



- సీఎం చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ క్షేత్రస్థాయిలో పర్యటన
- వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పరిశీలన
- టెక్నాలజీ వాడుతున్న రైతులను అభినందించిన సీఎం
- ఏఐతో రైతులకు సలహాలు అందిస్తున్నామని వెల్లడి

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, ప్రపంచ ప్రఖ్యాత వ్యాపారవేత్త బిల్ గేట్స్ సోమవారం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన ఉండవల్లిలోని అరటి తోటను సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో ఏపీ ప్రభుత్వం వినియోగిస్తున్న ఆధునిక టెక్నాలజీని, దాని పనితీరును సీఎం చంద్రబాబు ఆయనకు వివరించారు. -మిగతా 2లో

## బంగ్లా ప్రధానిగా రేపు తారిఖ్ రెహమాన్ ప్రమాణం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)

బంగ్లాదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ ఆ దేశ ప్రధానిగా మంగళవారం ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని భారత ప్రధాని మోదీకి ఆహ్వానం అందినట్లు సమాచారం. అయితే ఆ రోజు ముంబయిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌తో పాల్గొనాల్సిన కార్యక్రమాలు మోదీకి ఉన్నాయి. దీంతో భారత్ తరపున లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా.. ప్రమాణ స్వీకారానికి హాజరుకానున్నారు. భారత్ సహా 13 దేశాలకు మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం ఆహ్వానాలు పంపినట్లు తెలుస్తోంది. భారత్-బంగ్లా మధ్య సంబంధాలు ఇటీవల దెబ్బతిన్న సంగతి తెలిసిందే. గురువారం జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికల్లో బీఎన్‌పీ విజయం సాధించగానే తారిఖ్ రెహమాన్‌కు మోదీ ఫోన్ చేసి అభినందించిన సంగతి తెలిసిందే.

# ప్రజాకర్షక పథకాలకు తెరదించాం



- వ్యవస్థీకృత అంతరాలు సరిచేస్తున్నాం
- తదుపరి ప్రస్థానానికి కేంద్ర బడ్జెట్ ఊతం
- వికసిత భారత్‌కు ఇది పునాది
- వాణిజ్య ఒప్పందాలతో ఎగుమతులకు ఊపు
- తెలుగు రాష్ట్రాలకూ ప్రయోజనం చేకూర్చాం
- నా ఆలోచనలన్నీ దీర్ఘకాలిక దృష్టితోనే..
- 'పీటీఐ' ప్రత్యేక ఇంటర్వ్యూలో ప్రధాని నరేంద్ర మోదీ


(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)

ఉత్పాదకతను పెంచేలా ఖర్చులు ఉండాలనేదే తమ సర్కారు నిర్ణయించుకున్న గీటురాయి అని, అందుకే బడ్జెట్లో ప్రజాకర్షక పథకాల జోలికి వెళ్లలేదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఉద్యోగావకాశాలకు, సుస్థిరాభివృద్ధికి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలకు రికార్డుస్థాయిలో కేటాయింపులు చేశామని చెప్పారు. ఆదివారం పీటీఐ వార్తాసంస్థకు ఆయన ఈ మేరకు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. విదేశాలతో కుదుర్చుకుంటున్న వాణిజ్య, రక్షణ ఒప్పందాలు, సంస్కరణలవల్ల ప్రజలకు ఒనగూరుతున్న ప్రయోజనాలు, ప్రపంచవ్యాప్త అస్థిర పరిస్థితుల్లోనూ భారత్ వెలుగుతున్న తీరు.. తదితర అంశాలపై మోదీ సవివరంగా రాతపూర్వక సమాధానాలు ఇచ్చారు. "స్వల్పకాలిక ప్రజాకర్షక పథకాలను మేం ఉద్దేశపూర్వకంగానే పక్కనపెట్టాం. మునుపటి ప్రభుత్వాల హయాంలో నెలకొన్న వ్యవస్థీకృత అంతరాలను సరిచేయడంపై దృష్టి సారించాం. సాహసోపేత సంస్కరణలు చేపట్టాం. అభివృద్ధి చెందిన భారత్‌కు పునాదులు వేశాం. ఆ ప్రస్థానంలో తదుపరి స్థాయికి చేరేందుకు కొత్త బడ్జెట్ దోహదపడుతుంది. మా ప్రాధాన్యాలు, పాలనకు చక్కని ప్రతిబింబంలా బడ్జెట్ నిలుస్తోంది. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ పయనాన్ని ఇది వేగవంతం చేస్తుంది. మారిపోతున్న ప్రపంచంలో అవకాశాలను మన యువత అందిపుచ్చుకునేలా దీనిని రూపొందించాం. -మిగతా 2లో

## స్పీకర్ తొలగింపులో స్వేచ్ఛగా నిర్ణయం

అది సభాగౌరవానికి సంబంధించిందన్న నెహ్రూ

9న అవిశ్వాసం నేపథ్యంలో తెరపైకి ఆనాటి పరిణామం



(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)

పార్లమెంటు చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ తొలగింపు తీర్మానం సభ ముందుకు వచ్చినప్పుడు దానిపై పార్టీలకు అతీతంగా ఎంపీలు స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చని ఆనాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ తేల్చిచెప్పారు. పార్టీ అనుబంధాలు, విప్‌లకు కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని, సభా గౌరవానికి సంబంధించిన అంశంగానే దానిని చూడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాపై విపక్షాలు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం మార్చి 9న చర్చకు రానున్న నేపథ్యంలో ఆనాటి పరిణామాలను రాజకీయ వర్గాలు మరోసారి గుర్తు చేసుకుంటున్నాయి. 1954 డిసెంబరు 18న అప్పటి స్పీకర్ జి.వి.మావలంకర్‌ను తొలగించాలంటూ విపక్షాలు తీర్మానాన్ని ప్రతిపాదించాయి. 50 మందికి పైగా సభ్యులు మద్దతివ్వడంతో చర్చ చేపట్టారు. సభ్యులు స్వతంత్రంగా నిర్ణయం తీసుకోవాలని నెహ్రూ చెప్పడంతోపాటు విపక్షానికి ఎక్కువ సమయం ఇవ్వాలని సభాపతిని కోరారు.

### స్థాయి తగ్గించుకుంటున్నాం

"మెజారిటీ పార్టీ నేతగా కాకుండా అధికారపక్ష నేతగా సభనుద్దేశించి మాట్లాడాలనుకుంటున్నా. ఆధిక్యం ఉన్న పార్టీ సభ్యులైనా ఏ ఒక్కరూ విప్‌నకు, మరేదైనా ఆదేశానికి కట్టుబడాల్సిన పనిలేదు. నచ్చినట్లు ఓటు వేయవచ్చు. ఇది పార్టీ అంశం కాదు.. సభకు సంబంధించింది. -మిగతా 2లో

## ఐదేళ్లలో ఆ ఉద్యోగాలు కనుమరుగవుతాయి: వినోద్ ఖోస్లా




(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)

సాంకేతిక రంగంలో సంచలనాలు సృష్టిస్తోన్న కృత్రిమమేధ .. అన్ని రంగాల్లోకి శరవేగంగా విస్తరిస్తోంది. దీనివల్ల ఉద్యోగాలు పోతాయనే ఆందోళన ఎంతోకాలంగా వినిపిస్తోంది. ఇప్పుడు ఇదే మాటను మరో బిలియనీర్ వినోద్ ఖోస్లా ప్రస్తావించారు. ఏఐ టూల్స్ వల్ల రానున్న ఐదేళ్లలో ఐటీ సేవలు, బీపీఓలు దాదాపు కనుమరుగుకానున్నాయని అంచనా వేశారు. రానున్న 15 ఏళ్లలో నైపుణ్య ఆధారిత వృత్తులు తుడిచిపెట్టుకుపోతాయని హెచ్చరించారు. అయితే విద్య, వైద్య సంరక్షణను మాత్రం అందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. భారత్‌లో 'ఏఐ ఇంపాక్ట్ సమిట్' ప్రారంభం కానున్న నేపథ్యంలో ఓ జాతీయ సంస్థతో మాట్లాడారు."ఈ ఏఐ ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై భారీ ప్రభావాన్ని చూపించనుంది. ఆ ప్రభావం ఎక్కువగా ఉద్యోగాల పైనే. కార్మికుల స్థానంలో భర్తీ చేసే రోబోలకు చెల్లించే వ్యయం చాలా తక్కువగా ఉండనుంది. దాంతో ద్రవ్యోల్బణం తగ్గుతుందని నా అంచనా. అలాగే ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. రానున్న 15 నుంచి 20 ఏళ్లలో చాలావరకు సేవలు ఉచితం కూడా కావొచ్చు. విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి వస్తుంది. -మిగతా 2లో

## ఏఐ వాడకంలో అప్రమత్తత అవసరం కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)



అన్ని రంగాల్లో కృత్రిమ మేధ వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది. దీనివల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ ఏఐను దుర్వినియోగం చేయడం వల్ల తీవ్ర పరిస్థితులు ఏర్పడుతాయని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సహాయ మంత్రి జితిన్ ప్రసాద హెచ్చరించారు. ఏఐ వాడకంలో అప్రమత్తత అవసరమని.. దీనిని తప్పుడు సమాచార వ్యాప్తి కోసం వాడితే దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతినే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. -మిగతా 2లో

## ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం: ప్రధాని మోదీ

(షణ్ముఖ వెలుగు,ఢిలీ,ఫిబ్రవరి 16)



దేశ రాజధాని దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్‌ను నిర్వహిస్తుండడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తంచేశారు. ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో పాల్గొనాల్సిందిగా ప్రపంచ దేశాలకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రపంచ దేశాలకు భారత యువత ప్రతిభ, సామర్థ్యం తెలుస్తాయని.. ప్రపంచ అభివృద్ధిలో భారత్ తన సహకారాన్ని మరింత పెంచుకునేందుకు ముందడుగు వేస్తోందన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో భారత్ వేగంగా వృద్ధి చెందుతుందనడానికి ఈ కార్యక్రమం నిదర్శనమన్నారు. గ్లోబల్ సౌత్‌లో నిర్వహిస్తున్న -మిగతా 2లో

## "గ్రేట్ వర్క్"... ఏపీ ప్రభుత్వంపై బిల్ గేట్స్ ప్రశంసలు

- చంద్రబాబుతో కలిసి ఆర్టీజీఎస్ సెంటర్ ను సందర్శించిన బిల్ గేట్స్
- పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలన
- అమరావతి నిర్మాణ వివరాలను తెలుసుకుని గ్రేట్ అంటూ ప్రశంస

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 16)



గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ బిల్ గేట్స్ ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ కమాండ్ సెంటర్‌ను సీఎం చంద్రబాబుతో కలిసి సందర్శించారు. ఆర్టీజీఎస్ సెంటర్‌లో ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని దగ్గరుండి పరిశీలించారు. డేటా లేక్, అవేర్ 2.0, వాట్సాప్ గవర్నెన్స్, సంజీవని ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం వంటి అంశాల గురించి బిల్ గేట్స్ కు చంద్రబాబు వివరించారు.ఈ సందర్భంగా బిల్ గేట్స్ మాట్లాడుతూ... డేటా లేక్ ద్వారా అన్ని శాఖలను అనుసంధానం చేయడం, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభతరం చేయడం చాలా బాగుందని ప్రశంసించారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ సమాచారం సేకరించి వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్న తీరు, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ ద్వారా జీఎస్‌డీపీ పెరుగుదలను అంచనా వేస్తున్న విధానం కూడా గేట్స్‌ను ఆకట్టుకున్నాయి. ఆర్టీజీఎస్ లోని డిస్ ప్లే వాల్స్ పై ప్రెజెంటేషన్లను ఆయన పరిశీలించారు. ప్రాపర్టీ రికార్డుల భద్రత కోసం బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్ వంటి విధానాలు అమలు చేస్తున్న తీరును గేట్స్ ప్రశంసించారు. సంజీవని ప్రాజెక్టు ద్వారా డిజిటల్ హెల్త్ రికార్డులు సేకరించి ప్రజలకు సలహాలు ఇస్తున్న విధానాన్ని "గ్రేట్" అని కొనియాడారు. అవేర్ 2.0 ద్వారా రియల్ టైమ్ లో సమాచారాన్ని సేకరించి, -మిగతా 2లో

## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

- శివరాత్రి సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ. 10 వేల చొప్పున జమ
- సంతోషం వ్యక్తం చేస్తున్న మహిళలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఫిబ్రవరి 16)

గత ఎన్నికలకు ముందు కూడా రూ.10 వేలు జమ చేసిన నితీశ్ బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ మహిళలకు శివరాత్రి కానుకను అందించారు. రాష్ట్రంలోని -మిగతా 2లో

## పీజీఆర్ఎస్‌కి ఒక అర్జీ తహశీల్దార్



**(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 16)**
రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు అను సంధానంగా రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మండల రెవెన్యూ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్వే కొరకు ఒక అర్జీ వచ్చినట్లు మండల తహశీల్దార్ జె ప్రభాకరరావు తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో తహశీల్దార్ జె ప్రభాకరరావుతో పాటు ఎంపిడిఓ కె ధనలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ సుజాత, ఎఇఓ అజేయ్ బాబు, మండల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ రాజాబాబును కలిసిన ఎమ్మెల్యే ఉగ్ర, దామచర్లసత్య




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)**
రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి, కొండేపి నియోజకవర్గాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పై కలెక్టర్‌తో వారు చర్చించారు. పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతంగా జరగటంలో జిల్లా యంత్రాంగం చేసిన కృషి పట్ల ఈ సందర్భంగా వారు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## శివపార్వతుల కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల కుటుంబం







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)**
ఒంగోలు నగరంలోని సంతపేట సాయిబాబా దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా మఠంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో జరిగిన పార్వతి పరమేశ్వరుల కల్యాణమహోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబ సమేతంగా కళ్యాణంలో పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# ప్రజాకర్షక పథకాలకు తెరదించాం

'ఇప్పుడు కాకుంటే, ఎప్పుడూ కాదు' అనే బలవంతపు భావన నుంచి ఈ బడ్జెట్ రాలేదు. వికసిత దేశంగా ఎదగాలనే భారత్ ఆరాటానికి ప్రతీకగా ఇది రూపొందింది. 'మేం సిద్ధం' అనే భావన నుంచి ఇది వచ్చింది. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా దేశ రక్షణ రంగాన్ని ఆధునికీకరించాల్సి ఉండటంతో దానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాం" అని మోదీ వివరించారు.

**విదేశీ పెట్టుబడిదారుల్లో పెరిగిన విశ్వాసం**

"భారత్‌లో ఇప్పుడు రాజకీయ సుస్థిరత ఉంది. అందుకే విదేశీ పెట్టుబడిదారులకు భారత మార్కెట్‌పై విశ్వాసం పెరుగుతోంది. చాలా దేశాలు మనతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. భారత్‌లో తయారీ రంగం, సేవా రంగం, ఎంఎస్ఎంఈ పరిశ్రమలు బలంగా ఉన్నందువల్లే ఇతర దేశాలతో సాధికారతతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరిపే స్థాయికి చేరాం. 38 దేశాలతో ఇప్పటికే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం. పెరుగుతున్న పెట్టుబడులు, డిజిటల్ మౌలిక సదుపాయాలు వంటివాటివల్ల వృద్ధి 7 శాతంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఇలాంటి వ్యయం వల్ల దీర్ఘకాలికంగా ఆర్థిక వృద్ధికి ఎంతో ఊతం లభిస్తుంది. అందుకే ఈసారి వీటికి రూ.12.2 లక్షల కోట్లు కేటాయించాం. రైళ్లు, రహదారులు, విద్యుత్తు వంటి రంగాలపై ఎక్కువ ఖర్చు చేయనున్నాం. తాత్కాలిక ప్రజాకర్షణల ద్వారా కాకుండా ప్రజల జీవన నాణ్యతను పెంచి దేశాభివృద్ధిని వేగవంతం చేయాలనే మా సంకల్పాలను ఇవి చాటుతున్నాయి. భవిష్య తరాలను మదిలో పెట్టుకుని విప్లవాత్మక మార్పుల్ని తీసుకువస్తున్నాం. వేలల్లో విమానాలకు ఆర్డర్లు ఇచ్చాం. విమానాశ్రయాల్ని రెట్టింపు చేశాం. సరకు రవాణా నడవాలు, ఓడరేవులు, తీరప్రాంతాల అనుసంధానానికి పెద్దపీట వేశాం.

**యూపీయే పాలనలో ఆర్థిక అవ్యవస్థ**

కేంద్రంలో యూపీయే అధికారంలో ఉన్నప్పుడు ఆర్థిక అవ్యవస్థ కొనసాగింది. అందువల్లనే ఏ చర్చల్లోనూ విశ్వాసంతో ముందడుగు వేయలేకపోయేది. ఏ చర్చలూ కొలిక్కి వచ్చేవి కావు. ఇప్పుడు అనేక దేశాలు, కూటములతో వరస ఒప్పందాలు కుదుర్చుకుంటున్నాం. త్వరలోనే మరో మూడు ఖరారు కానున్నాయి. సున్నా టారిఫ్‌తోనే ఎగుమతులు చేయగలుగుతున్నాం. ఇవన్నీ ఈమధ్య కుదిరినవే కావచ్చు. పోటీపడే దేశీయ పరిశ్రమ, విశ్వాసంతో కూడిన అడుగులతో చేస్తున్న ప్రయత్నాలకు తుది ఫలితం ఇవి. ఒక దశాబ్దం క్రితం మనం ఎక్కడున్నామో గుర్తుచేసుకోవాలి.

**రాబోయే దశాబ్దికి మూడు ప్రాధాన్యాలు**

సంస్థాగత సంస్కరణల్ని మరింతగా ముందుకు తీసుకువెళ్లడం, నవకల్పనల్ని బలోపేతం చేయడం, సులభతర పాలన.. రాబోయే దశాబ్దానికి ఈ మూడూ నా ప్రాధాన్యాలు. మేం చేపట్టిన సంస్కరణలు సామాన్యులకు ఎంతో లబ్ధి కలిగిస్తున్నాయి. పాలనను సరళతరం చేయడం వల్ల ప్రజలు, వ్యాపారవేత్తలు సునాయాసంగా, విశ్వాసంతో పనులు చేసుకోగలుగుతారు. దళారుల ప్రమేయాన్ని తగ్గించగలిగాం. సంస్కరణలు అనగానే అది ఆర్థిక వ్యవస్థకు, పరిశ్రమలకు సంబంధించినవిగా అనుకుంటారు. సామాజిక రంగంలో సంస్కరణలూ ముఖ్యమే. జీఎస్టీ సంస్కరణలు దీనికి ఉదాహరణ. యూపీఐ చెల్లింపులు మరో మేలైన సంస్కరణ. రక్షణ రంగంలో పదేళ్లలో తెచ్చిన సంస్కరణలు 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఫలితాలనిచ్చాయి. కొత్త బడ్జెట్లోనూ రూ.7.85 లక్షల కోట్లను ఈ రంగానికి కేటాయించాలని ప్రతిపాదించాం. మునుపటి కంటే 15% కేటాయింపులు పెంచిన ఏకైక శాఖ ఇదే" అని మోదీ చెప్పారు.

## ఉండవల్లిలో అరటితోటను సందర్శించిన బిల్ గేట్స్... ఏపీ వ్యవసాయంలో టెక్నాలజీని చూసి ఆశ్చర్యం

ఉండవల్లికి విచ్చేసిన బిల్ గేట్స్‌కు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం, వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రదర్శించి చూపించారు. అరటి తోటలో డ్రోన్ల సహాయంతో మందులు పిచికారీ చేసే విధానాన్ని బిల్ గేట్స్ ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, తమ రైతులు సంప్రదాయాలను గౌరవిస్తూనే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో ముందున్నారని, ఇది తనకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు."ఈ విషయాన్నే ఇవాళ ఉండవల్లిలో మిస్టర్ గేట్స్‌తో పంచుకున్నాం. పంటలు, మార్కెట్ ధరలు, నేల స్వభావం ఆధారంగా కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా రైతులకు కచ్చితమైన సలహాలు అందిస్తున్నాం. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని, సుస్థిర వ్యవసాయ పద్ధతులను కూడా చురుకుగా ప్రోత్సహిస్తున్నాం" అని చంద్రబాబు వివరించారు. ఈ పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు అక్కడి రైతులను అభినందించారు.

## స్పీకర్ తొలగింపులో స్వేచ్ఛగా నిర్ణయం

పార్టీతో ప్రమేయం లేకుండా దీనిని చూడాలి. గౌరవ సభాపతిపై, సభ గౌరవంపై ఆధారపడిన తీవ్రమైన అంశంగానే దీనిని పరిగణిద్దాం. స్పీకర్ గురించి మనం చెప్పేది, చేసేది తిరిగి మనందరికీ వస్తుంది. ఈ అంశం సభ ముందుకు వచ్చినప్పటి నుంచి నాకెంతో విచారం కలిగింది. స్పీకర్ పనితీరుపై అందరిలో ఒకే అభిప్రాయం ఉండకపోవచ్చు. ఆయన నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చేమో. అంతమాత్రాన ఆయన చిత్తశుద్ధిని సవాల్ చేయడం పూర్తిగా భిన్నం. దీనిద్వారా మనం దేశానికి హాని చేస్తున్నాం.. అల్పత్వాన్ని ప్రదర్శించి, ప్రపంచం ముందు మనస్థాయి తగ్గించుకుంటున్నాం. స్పీకర్‌కు వ్యతిరేకంగా తీర్మానం రావడం అసాధ్యమని నేను చెప్పడంలేదు. రాజ్యాంగ నిబంధనను, విపక్షాల హక్కును కాదనడం లేదు. ఇక్కడ చట్టబద్ధ హక్కు కంటే.. ఔచిత్యం, అవసరం ఎంతమేరకు అనేదే పాయింటు. పార్లమెంటు గౌరవ మర్యాదలను కాపాడటం ముఖ్యం. విపక్ష ఆరోపణల్లో పసలేదు" అని స్పీకర్‌ను నెహ్రూ సమర్థించారు. ఓటింగులో తీర్మానం వీగిపోయింది.

## ఐదేళ్లలో ఆ ఉద్యోగాలు కనుమరుగవుతాయి: వినోద్ ఖోస్లా

భవిష్యత్‌లో ప్రభుత్వాలు ఉద్యోగ కల్పనపై దృష్టిపెట్టడం, ఉద్యోగం కోసం చదవడం అనేవి సరైన ఆలోచన కాకపోవచ్చని నా అభిప్రాయం. ఎందుకంటే పలు వృత్తులను ఏఐనే మెరుగ్గా చేయగలదు. కాబట్టి.. ఏఐ, మనుషులు కలిసి పనిచేసే కాలం వస్తుందని భావిస్తున్నాను. ఇక భారత్ ఐటీ సేవల విషయంలో కాకుండా ఏఐ ఆధారిత ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశంగా భారత్ అవతరిస్తుంది" అని ఖోస్లా పేర్కొన్నారు.

16-20 తేదీల్లో, దిల్లీలోని భారత్ మండపంలో ఏఐ ఇంపాక్ట్ సమిట్ జరగనుంది. వివిధ దేశాలు తమ ఏఐ అజెండాను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం. ఈ నేపథ్యంలోనే వెంచర్ క్యాపిటలిస్ట్ ఖోస్లా తన అభిప్రాయాలు వ్యక్తంచేశారు.

## ఏఐ వాడకంలో అప్రమత్తత అవసరం: కేంద్రమంత్రి జితిన్ ప్రసాద

దిల్లీలో నేడు ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రారంభం కానున్న నేపథ్యంలో.. నిర్వహించిన ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏఐ ద్వారా విద్య, వైద్య, వ్యవసాయం, పరిపాలన వంటి అన్ని రంగాల్లో పనులు సులభమవుతున్నాయని కేంద్రమంత్రి పేర్కొన్నారు. కాబట్టి దేశప్రజలందరూ కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారత్ వంటి అధిక జనాభా గల దేశాల్లోని ప్రజలకు డిజిటల్ అక్షరాస్యత లేకపోతే సైబర్ నేరాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి కృత్రిమ మేధ వినియోగంపై పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠ్యాంశాల్లో ఈ సమాచారాన్ని పొందుపరచాలన్నారు.

## ఏఐ సమ్మిట్..భారత్ వేగవంతమైన వృద్ధికి నిదర్శనం: ప్రధాని మోదీ

ఈ మొదటి ప్రధాన అంతర్జాతీయ ఏఐ సమిట్ మన దేశంలో జరుగుతుండడం గర్వకారణమన్నారు."సర్వజన హితాయ, సర్వజన సుఖాయ" (అందరికీ సంక్షేమం, అందరికీ ఆనందం) అనే ఈ సదస్సు థీమ్‌పై మోదీ మాట్లాడుతూ.. ప్రపంచదేశాల పురోగతి కోసం కృత్రిమ మేధస్సును ఉపయోగించుకోవడంలో మన ఉమ్మడి నిబద్ధతను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. ఈ సమిట్ వల్ల డిజిటల్ సదుపాయాల కల్పన, శక్తిమంతమైన స్టార్టప్‌ల ఏర్పాటు, అత్యాధునిక పరిశోధనలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భారత్ బాధ్యత మరింత పెరగనుందన్నారు. ఇప్పటికే ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, పాలన వంటి అనేక రంగాల్లో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందన్నారు.

నేటినుంచి 20వ తేదీ వరకు దిల్లీలో జరగనున్న ఈ సదస్సుకు 45కు పైగా దేశాల ప్రతినిధులు హాజరుకానున్నారు. ఆయా దేశాలు తమ ఏఐ అజెండాలను నిర్వచించుకోనున్నాయి. మన ప్రతిభను ప్రదర్శించడం, డిజిటల్ పబ్లిక్ మౌలిక సదుపాయాలను విస్తరించడం, విస్తృతం అవుతున్న అంకుర సంస్థల పర్యావరణ వ్యవస్థను ప్రపంచానికి పరిచయం చేయడం ఈ సదస్సు ఉద్దేశం.

## "గ్రేట్ వర్క్"... ఏపీ ప్రభుత్వంపై బిల్ గేట్స్ ప్రశంసలు

వేగంగా నిర్ణయాలను తీసుకుంటున్నట్టు బిల్ గేట్స్ కు చంద్రబాబు తెలిపారు. ప్రాపర్టీ రికార్డుల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని బిల్ గేట్స్ ప్రశ్నించగా... బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో రికార్డులను భద్రపరుస్తున్నామని, భూ రికార్డులపై క్యూఆర్ కోడ్ వంటి విధానాలతో పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు ఆయనకు వివరించారు. అమరావతి నిర్మాణ వివరాలను కూడా ఆసక్తిగా తెలుసుకున్న బిల్ గేట్స్ "గ్రేట్ వర్క్" అంటూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారు.

## మహిళలకు మరోసారి భారీ కానుక ఇచ్చిన నితీశ్ కుమార్

అర్హత కలిగిన మహిళల ఖాతాల్లో రూ.10 వేల చొప్పున నేరుగా జమ చేశారు. తమ ఖాతాల్లో డబ్బు జమ కావడంతో మహిళలు ఖుషీగా ఉన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా ఇలాగే మహిళల ఖాతాల్లో రూ.10 వేలు జమ చేశారు. ఆ డబ్బు ప్రభావంతో మహిళలు పెద్ద ఎత్తున ఓటు వేసి బీజేపీ-జేడీయూ కూటమికి భారీ మద్దతు తెలిపారు. ఫలితంగా ఎన్డీయే కూటమి 202 స్థానాలు కైవసం చేసుంది. నితీశ్ మరోసారి సీఎం అయ్యారు.


ఇప్పుడు శివరాత్రి పండుగ సమయంలో మళ్లీ ఖాతాల్లో రూ.10 వేలు జమ కావడంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మహిళల సంక్షేమం విషయంలో నితీశ్ ఎప్పుడూ ముందుంటారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలి

**మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు**
**9 గంటల కల్లా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**
**పరీక్షలకు సిద్ధమైన 15,944 మంది విద్యార్థులు**
**82 పరీక్ష కేంద్రాలు, 6 ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు**
**పరీక్షలు జరిగే రోజు జీరాక్స్ సెంటర్స్ మూసివేయాలి**
**పరీక్షలు జరిగే రోజు 144 సెక్షన్ ఉంటుంది**
**జిల్లా జాయింట్ కలెక్టర్ భావన**



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)**
మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించే జిల్లాలో నిర్వంచే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ భావన తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లాలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు నిర్వహణ పై జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మార్చి 16 నుండి ఏప్రిల్ 1 వరకు జిల్లాలో నిర్వహించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి చిన్న పొరపాటు జరగకుండా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విదంగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. 10 వ తరగతి పరీక్షలు నిర్వహించే పరీక్ష కేంద్రాలను తహశీల్దార్లు, ఆర్డీఓలు, డిఈఓ, ఎంఈఓలు ముందుగా పరీక్ష కేంద్రాలను పరిశీలించి అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే పరీక్షలు నిర్వహించే రోజు నాటికి విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు 9 గంటల కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్ష కేంద్రంలోనికి అనుమతి లేదని తెలిపారు. విద్యార్థులు 9 గంటలకల్లా వారి కేటాయించిన పాఠశాలకు చేరుకునే విధంగా ఆర్టీసీ అధికారులు బస్సులు ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ఫస్ట్ ఎయిడ్, ఏఎన్ఎం నియమించాలని, పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, పరీక్షలు అయిన వెంటనే జవాబు పత్రాలను సమీపంలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌కు అందజేయాలన్నారు. పరీక్షలు జరిగే రోజులలో 144 సెక్షన్ విధించడంతోపాటు ఆ పరిసర ప్రాంతంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. జిల్లాకు వచ్చే ప్రశంస పత్రాలను జాగ్రత్తగా స్ట్రాంగ్ రూములు భద్రపరచాలని, పరీక్ష కేంద్రాలకు ప్రశ్న పాత్రలను బందోబస్తు ద్వారా తీసుకెళ్లాలని వీటికి సంబంధించి సంబంధిత మండల స్థాయి పోలీసు అధికారులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డిఆర్ఓ లవన్న, డీఈఓ శ్రీనివాసులు, డియంహెచ్ఓ డాక్టర్ విజయమ్మ, పోలీసు, విద్యుత్, ఆర్టీసీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
17.02.26    మంగళవారం


# కమణీయంగా నిర్మమహేశ్వరుడి రథోత్సవం



**వేలాదిగా తరలి వచ్చిన భక్తులు**
**విశేష పూజలు నిర్వహించిన**
**మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి,**
**మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు**
**డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**





**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)**
రాష్ట్రంలోనే ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ధి గాంచింది పొదిలి శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరస్వామి దేవాలయం. అత్యంత ప్రాచీన కాలంనాటి దేవాలయాల్లో ఒకటిగా పేరుంది. చరిత్ర పురాణాల్లో దక్షిణ కాశీగా పేరుగాంచింది. అలాంటి దేవాలయంలో కొలువైన శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహ్వేరస్వామి రథోత్సవం సోమవారం 155 గంటలకు ఆశేష జనవాహి నడుమ కన్నుల పండువలా సాగింది. తొలుత మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మేళతాళలతో తీసుకొచ్చి ప్రత్యేక పూజలు చేసి రథాన్ని లాగి ప్రారంభించారు. అదేవిధంగా తహశీల్దార్ క్రిష్ణారెడ్డి కుటుంబ సమేతంగా, కనిగిరి డిస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు. మార్కపురం వైసీపీ ఇంచార్జ్ అన్నా వెంకట రాంబాబు స్వామివారిని దర్శించుకొని రథాన్ని లాగారు. రథనిర్మాణ దాత సామంతపూడి నాగేశ్వరరావు, గోపురం నిర్మాణదాత మాకినేని రమణయ్య, ఉభయదాతలను ఆలయ కమిటి చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, ఈవో నర్రా నారాయణరెడ్డిలు ఆలయ మర్యాదలతో ఆలయ ప్రాంగణానికి తీసుకొచ్చారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేలాది మంది భక్తులు వెంటరాగా అత్యంత సుందరంగా అలంకరించిన రథం పై ఉత్సవమూర్తులను ఉంచారు. అనంతరం గుమ్మడికాయలు, వారుపోసి కాయాకర్పూరం సమర్పించి రథాన్ని లాగుతూ హరహర హరహర అంటూ ముందుకు సాగించారు. పట్టణం మొత్తం హరహర మహాదేవ శంభో శంకర (తరువాయి 4లో...)



## చేసిన పనులు ప్రజలకు చెప్పండి

**24న వెలుగొండకు ముఖ్యమంత్రి చంద్రబాబు**
**మార్కాపురం జిల్లాకు రూ.1000 కోట్ల**
**ప్రత్యేక నిధులు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చొరవ**
**ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర**





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 16)**
కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. సోమవారం అమరావతి గ్రౌండ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ఈ నెల 24న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారని, ఈ ప్రాజెక్టుకు అవసరమైన ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉందన్నారు. ఈ బడ్జెట్‌లో ప్రాజెక్టుకు ఎన్ని నిధులు అవసరమో వాటినే విడుదల చేశారని, ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం నిధులు అవసరమైతే విడుదల చేస్తారన్నారు. ఎన్నో ఏళ్ళుగా పెండింగ్‌లో ఉన్న పనులను కూటమి ప్రభుత్వంలో పూర్తి చేసుకోగలుగుతున్నామన్నారు. కనిగిరి ఆసుపత్రి అభివృద్ధితో పాటు భైరవకోనను కూడా అభివృద్ధి చేశామన్నారు. కనిగిరిని కనకపట్నంగా మార్చడమే మన ధ్యేయమన్నారు. మున్సిపల్ మంత్రి నారాయణ సహకారంతో మున్సిపాల్టీలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బడ్జెట్‌లో అన్ని వర్గాల అభివృద్ధితో పాటు (తరువాయి 4లో...)

## వచ్చే ఏడాది కూడా పాకల బీచ్ ఫెస్టివల్

**బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు**
**మీడియా సమావేశంలో మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య**



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఫిబ్రవరి 16)**
వచ్చే ఏడాది కూడా పాకల బీచ్ ఫెస్టివల్ మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పేర్కొన్నారు. ఒంగోలులోని తన కార్యాలయంలో సోమవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ కేవలం పది రోజుల లో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో, జిల్లా కలెక్టర్ పి. రాజబాబు , జాయింట్ కలెక్టర్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు సహకారంతో, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అందరూ ప్రజాప్రతినిధుల సహకారంతో ఈనెల 14,15వ తేదీల్లో నిర్వహించిన పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతం అయిందని పేర్కొన్నారు. సహకరించిన ప్రజలకు, దాతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్ఫూర్తితో రాష్ట్రంలో పాకల బీచ్ ఫెస్టివల్ ఒక చరిత్రలో నిలిచిపోయేలా ఏర్పాటు చేశామన్నారు..

(తరువాయి 4లో...)

## మేము రావణాసులం కాదు.... ప్రజా సేవకులం

**గడిచిన 20 నెలల్లో తాము ఎంతో అభివృద్ధి చేశాం**
**తాను మార్కాపురానికి నాలుగు పనులు చేస్తానని చెప్పా**
**మార్కాపురం జిల్లా సాధించా...త్వరలోనే వెలుగొండ పూర్తి చేసి నీరందిస్తా**
**చెరువుకట్టను ట్యాంక్ బండ్‌లా చేసేందుకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశా**
**వైసీపీ పాలనలో చేసిన అభివృద్ధి చూపగలరా?**
**తాము ఎవరినీ ఎలాంటి ఇబ్బందులకు గురి చేయడం లేదు**
**తప్పు చేస్తే చెప్పండి సరిదిద్దుకుంటా...**
**అసత్య ప్రచారాలు మానుకోండి**
**వైసీపీ నేతలకు హితవు**
**మీడియా సమావేశంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి**



## స్వర్ణాంధ్ర 2047 విజన్‌లో భాగంగా వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ రాజాబాబు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలో సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర మంత్రులు,



కార్యదర్శులతో కలసి స్వర్ణాంధ్రప్ర2047 విజన్ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సంజీవని ప్రాజెక్ట్, ఏఐ ఆధారిత వ్యవసాయం, విద్యా, ఆరోగ్య రంగాలలో చేపట్టిన ప్రాజెక్టులపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకులు, గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ తో కలిసి చర్చించారు. గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ తో వారి బృందం ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు ఈ చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గురించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, బిల్ గేట్స్ కు వివరించారు. ప్రాజెక్ట్ సంజీవని అమలుకు గేట్స్ ఫౌండేషన్ ఏఐ సాంకేతిక సహాయం అందించనున్నట్లు గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ తెలిపారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# మేము రావణాసులం కాదు.... ప్రజా సేవకులం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 16)

మేము రావణాసులం కాదని...ప్రజా సేవకులమని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. గత కొద్ది రోజులుగా వైసీపీ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాలపై ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సోమవారం సాయంత్రం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. చెప్పిన ప్రతి హామీని నెరవేర్చేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. తాను 25 ఏళ్ళుగా ఇదే ఊరిలో ఉంటున్నానని, ఇక్కడి ప్రజల సమస్యలు తెలుసన్నారు. 25 ఏళ్ళుగా రాజకీయాలు చేస్తున్నానని, తాను ప్రజలకిచ్చిన మాటను మర్చిపోనన్నారు. గత ఎన్నికల్లో మార్కాపురం ప్రాంత ప్రజలకు నాలుగు హామీలు ఇచ్చానన్నారు. ఆ హామీలలో ప్రధానమైనది మార్కాపురం జిల్లా అది సాధించానన్నారు. ఇక వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి త్వరలోనే రైతులకు నీరందిస్తామన్నారు. చెరువుకట్ట పైన రూ.4 కోట్లతో రోడ్డుకు శంకుస్థాపన చేశామన్నారు. ఆ రోడ్డును ట్యాంకు బండ్ లా తయారు చేసేందుకు కృషి చేస్తానన్నారు. తదుపరి కంభం-తర్లుపాడు రోడ్డును అభివృద్ధి చేస్తానని చెప్పానని, వాటి అమలుకు కృషి చేస్తానన్నారు. మార్కాపురం నియోజకవర్గాన్ని ఏ ఒక్క వైసీపీ నాయకుడు అభివృద్ధి చేసిన దాఖలాలు ఉన్నాయా అని మండిపడ్డారు. వైకాపా పార్టీకి, నాయకులకు అధికార పక్షంపై బురద చల్లడం మాత్రమే తెలుసన్నారు. మార్కాపురం అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్క వైసీపీ నాయకుడిని తాము ఇబ్బందులకు గురి చేయలేదన్నారు. గతంలో మీ పాలనలో టిడిపి నేతల పై మీ వ్యవహారం ఎలా ఉందో ఒక సారి గుర్తు తెచ్చుకోవాలన్నారు. తాము ఏమైనా తప్పులు చేసి ఉంటే తెలియజేస్తే సరిదిద్దుకుంటానన్నారు. అలా కాకుండా ఏదో ప్రజల వద్ద సానుభూతి కోసం తన పై బురదజల్లే ప్రయత్నం చేస్తే అది మీకే ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. తాము ఎవరి మీద కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదన్నారు. నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలోనైనా తమ పార్టీ నాయకులు, తన అనుచరులు గాని భూ కబ్జాలకు పాల్పడ్డామో ం. తాము ఆర్థికంగా ఎవరినీ ఇబ్బందుల పాలు చేయడం లేదన్నారు. హార్టికల్చర్ హబ్‌తో మన ప్రాంతాలకు రోడ్లు, కోల్డ్ స్టోరేజీలు వస్తాయన్నారు. మెడికల్ కాలేజీ నిర్మాణానికి గడిచిన ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం రూ.22 కోట్లు మాత్రమే మంజూరు చేసిందని, తాను ఇప్పటి వరకు రూ.48 కోట్లు నిధులు మంజూరు చేయించామన్నారు. అవసరమైన లెక్కలతో తాను రెడీగా ఉన్నానని, వైసీపీ నాయకులు ఎవరైనా సరే లెక్కలతో తనతో చర్చకు రావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమనీయంగా నిర్మమహేశ్వరుడి రథోత్సవం







































భక్తులు స్వామివారి రధాన్ని లాగి భక్తిని చాటుకున్నారు. పురవీధులన్నీ జనసంద్రంగా మారాయి. భక్తులకు స్వామివారు పార్వతీ పరమేశ్వరుల అలంకరణలో దర్శనమివ్వడంతో భక్తులు స్వామివారిని దర్శించుకుని పునీతులయ్యారు. అనుకున్న కోరికలు తీరతాయని అంటూ శివనామస్మరణంతో మారుమ్రోగింది. స్వామివారిని గౌరీశంకరులుగా అలంకరించి అర్చక స్వాములు పార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి వార్లకు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. రంగురంగు పూలతో రమణీయంగా అలంకరించారు. మధ్యహ్నాం 1.53 గంటలకు వేలాది మంది భక్తులు నడుమ శివనామస్మరణం చేస్తుండగా హరహరా హరహరా హరహరా అంటూ స్వామివారికి నీరాజనాలు పలుకుతూ రధాన్నిలాగారు. మహిళలు, పురుషులు ఎవరికి వారే పోటిపడి రథాన్ని ముందుకు కదిలించారు. పట్టణంలోని చిన్న బస్టాండ్, పెద్ద బస్టాండ్, నిమ్మయ్య హోటల్, రాఘవేంద్ర సినిమాహాల్, దర్శి రోడ్డు మీదుగా శివాలయానికి చేరుకుని రథోత్సవం ముగిసింది. ఆనవాయితీ ప్రకారం నిమ్మయ్య హోటల్ దగ్గరకు పురుషులు రదాన్ని లాగుతారు. అక్కడ నుండి రధాన్ని లాగే అవకాశం మహిళలకు కల్పిస్తారు. భక్తులు, ప్రజలు మండుటెండను సైతం లెక్క చేయకుండా స్వామివారికి బిందెలతో వారు పోస్తూ గుమ్మడికాయలు రధచక్రాల క్రింద ఉంచుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 3.35 గంటలకు రథం శివాలయ ప్రాంగణానికి చేరింది. అనంతరం హారతి అందుకొని భక్తులు ప్రసాదం స్వీరించారు. అన్నివర్గాల ప్రజలు, ప్రగాడ నమ్మకంతో పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామిని చూసి పులకించిపోయారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రథోత్సవం పూర్తికావడంతో అధికారులు, పోలీసులు, ఆలయ సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

### అడుగడుగును అన్నదాన కార్యక్రమాలు

పార్వతీసమేత నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా వచ్చే భక్తులకోసం అడుగడుగున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఎక్కడిక్కడ ఎవరికి వారు స్వతంగా ఏర్పాటు చేశారు. పట్టణంలోని మార్కాపురం అడ్డరోడ్డు నుండి చిన్నబస్టాండ్ వరకు అడుగడుగున అన్నదానం, మజ్జిగ, మంచినీళ్లు, అరంజ్ జ్యూస్, పెరుగన్నం, పలావు వంటివి భక్తులకు అందజేశారు.

### పటిష్ట బందోబస్తు...

కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ రథోత్సవం ప్రారంభం నుంచి పొదిలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్‌కుమార్, ఎస్ఐ సూరెడ్డి రాజేష్‌లు ప్రత్యేక చొరవ తీసుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథోత్సవాన్ని నిర్వహించారు. ఈ వేడుకకు ఎస్ఐలు మురళి, జి కోటయ్య, బ్రహ్మనాయుడు ఇతర పోలీసు అధికారులు పాల్గొని పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

## వచ్చే ఏడాది కూడా
# పాకల బీచ్ ఫెస్టివల్

రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ సహకారంతో కొండేపి నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. పాకల బీచ్ ఫెస్టివల్ ను కేవలం కొండేపి నియోజకవర్గానికి పరిమితం చేయకుండా జిల్లాలోని కనిగిరి, గిద్దలూరు, పొదిలి, ఎర్రగొండపాలెం, ఒంగోలు ప్రాంతాలలో ప్రజా ప్రతినిధుల సహకారంతో విస్తృతంగా ప్రచారం చేయడం జరిగిందన్నారు. దాదాపు రెండున్నర లక్షల మంది జిల్లాకు చెందిన ప్రజలు ఈ వేడుకలలో పాల్గొన్నారన్నారు. రెండు రోజులు పాటు జరిగిన ఈ వేడుకలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజలు పూర్తిస్థాయిలో సహకారం అందించారు అన్నారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న ప్రజల సహకారం అయిందన్నారు. బీచ్ ఫెస్ట్ వల్ లో వాటర్ గేమ్స్, హెలి టూరిజం లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి అన్నారు. శివరాత్రి పండుగలు పురస్కరించుకొని ఆర్టీసీ వారు శ్రీశైలం, కోటప్పకొండ తిరుణాల తో పాటుగా పాకల బీచ్ ఫెస్టివల్ కు అంటే ప్రాముఖ్యత ఇచ్చి బస్సులు నడిపారు అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి, కందుల దుర్గేష్, బీసీ జనార్ధన్, కొల్లు రవీంద్ర, గొట్టిపాటి రవి,ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఇన్చార్జులు గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్ బాబుల సహకారం మరువలేనిది అన్నాడు. వచ్చే ఏడాది బీచ్ ఫెస్టివల్ నాటికి గ్రామంలో మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో కల్పిస్తామని పేర్కొన్నారు. అతి తక్కువ సమయంలోనే భారీ ఏర్పాట్లను అద్భుతంగా చేసిన ఫ్రైడ్ మీడియాకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం అధ్యక్షులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏ కార్యక్రమం జరిగిన జిల్లాలోని అందరి ప్రజాప్రతినిధుల సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. అతి తక్కువ సమయంలో పాకల బీచ్ ఫెస్టివల్ను ఏర్పాటు చేసి విజయవంతం చేసినందుకు ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, పోలీసు యంత్రాంగానికి, కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫ్రైడ్ మీడియా ప్రతినిధి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# చేసిన పనులు ప్రజలకు చెప్పండి



భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగపడే పనులకు నిధులు కేటాయించడం జరిగిందన్నారు. విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామన్నారు. ట్రిపుల్ ఐటి పనులు త్వరలో ప్రారంభించేలా చేసి వచ్చే విద్యా సంవత్సరంలో కనిగిరిలో క్లాసులు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. మార్కాపురం కొత్త జిల్లాకు రూ.1000 కోట్ల ప్రత్యేక నిధులు కేటాయించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ తీసుకోనున్నట్లు తెలిపారు. జిల్లాలో ఉద్యానవన పంటలను పెంపొందించి ఉద్యానవన హబ్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నీటి సంరక్షణ పెంపొందించేందుకు వాటర్‌షెడ్లు మంజూరు చేయడం కాక రైతులకు బోర్లు మంజూరుకు కూడా కృషి చేస్తామని తెలిపారు. ప్రపంచ దేశాలు ముఖ్యమంత్రి చంద్రబాబును చూసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రావడం హర్షదాయకమన్నారు. భూ సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. రేగులచలక భూ సమస్యలతో పాటు అసైన్డ్ భూముల అమ్మకాల పై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణం మే నెలాఖరులోపు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడ్కో ఇళ్ళకు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రి నారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎంపిపి డి ప్రకాశం, కనిగిరి సింగిల్ విండో అధ్యక్షులు అద్దంకి రంగబాబు, సీనియర్ టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, టిడిపి కార్యాలయ కార్యదర్శి షేక్ షరీఫ్, పట్టణ అధ్యక్షులు ఫిరోజ్, టిడిపి అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, అహ్మద్, వెంకట్‌రెడ్డి, సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, అచ్చాల రవి, గాయం తిరుపతిరెడ్డి, చీకటి వెంకట సుబ్బయ్య, బారా ఇమాం, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## యాగంటి మల్లిఖార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 16)
రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మాజీ ఏఎంసి ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు అన్నారు. సోమవారం పట్టణంలోని తన కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026- 27 బడ్జెట్ మొత్తం సంక్షేమం, అభివృద్ధి, సంపద సృష్టికి ప్రాధాన్యతను ఇస్తూ బడ్జెట్ను ప్రవేశపెట్టారని అలాగే ఈ బడ్జెట్ స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడానికి ఉపయోగపడేలా ఉందని అన్ని రంగలకు ఊతమిచ్చేలా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఘనత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ దని వెల్లడించారు. రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్బుగా తయారు చేయడానికి దాదాపు 30 వేల కోట్లు కేటాయించడం జరిగిందని అలాగే ఉత్తరాంధ్రకు పది జిల్లాల అభివృద్ధి నడిపించుట కొరకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం జరిగిందని అలాగే విశాఖపట్నం కి అంతర్జాతీయ ఐటి దిగజాలు డేటా సెంటర్ అలాగే అంతర్జాతీయ భోగాపురం విమానాశ్రయం నిర్మించడం జరిగిందని అలాగే నూతన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలతో విశాఖపట్నం తో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి కొరకు భారీగా నిధులు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి కూడా భారీగా నిధులు కేటాయించి వ్యవసాయ రంగాని లాభసాటిగా మార్చి యువతను కూడా వ్యవసాయ వైపు ఆకర్షించేలా లాభదాయ వృత్తిగా మార్చుటానికి పెట్టిన బడ్జెట్ అని వెల్లడించారు. అలాగే బీసీల సంక్షేమానికి 51000 కోట్లు మరియు ఎస్సీ సంక్షేమానికి 21,000 కోట్లు ఎస్టీ సంక్షేమానికి 1000 కోట్లు మరియు మైనార్టీ వర్గాలను ఆదుకోవడానికి 6000 కోట్లు ఈ బడ్జెట్లో కేటాయించడం ద్వారా అన్ని వర్గా ప్రజలకు న్యాయం చేకూరుస్తుందని వెల్లడించారు. ఈ బడ్జెట్లో పేద ప్రజల సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించారని వైసిపి పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు కంటే రెట్టింపు సంఖ్యలో నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిది అని ఇప్పటికైనా తప్పుడు ప్రచారాలు మానుకొని ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వడం మానుకోవాలని ప్రజలు వైసిపి పార్టీకి 11 సీట్లు ఇచ్చినందుకైనా అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి బడ్జెట్ గురించి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని వైసిపి పార్టీ అధ్యక్షుడు పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్దాలు కట్టుకొని తిరిగాడని వైసీపీకి చెందిన నాయకులు ఎమ్మెల్యేలు కూడా కళ్ళకు గంతలు కొట్టుకొని ఉన్నారని కళ్లకు కట్టిన గంతలు తీసి రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూడాలని వైసీపీ పార్టీ నాయకులకు హితబోతు చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, పోలవరం నిర్మాణానికి రూ.6,105 కోట్లు, వీబీ జీ రామ్ జీ పథకానికి రూ.8,365 కోట్లు, గృహనిర్మాణానికి రూ.5,451 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, 10 జిల్లాల పరిధితో విశాఖపట్నం ఆర్థిక ప్రాంతం అభివృద్ధికి రూ.28,000 కోట్లు, రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు ఇలా అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేసిందని సంతోషం వ్యక్తం చేశారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల కొరకు దళారులను నమ్మవద్దు

## ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, ఫిబ్రవరి 16)
కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి, అభివృద్ధి కొరకు 20వేల కోట్లు పైగా కేటాయించి ఎస్సీలకు పెద్దపీట వేశారని ఏపీ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ సాతులూరి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కుమార్ మాచర్ల తన వ్యక్తిగత కార్యాలయంలో మాట్లాడుతూ కార్పొరేషన్ కి 361 కోట్లు కేటాయింపు ఎస్సీలు ఆర్థికంగా పురోభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ముఖ్యంగా త్వరలో ప్రభుత్వ ఆదేశానుసారం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందించే లోన్స్, భూ పంపిణీ లాంటి ఏ ఇతర పథకాలు అయినా లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా ఆయా నియోజకవర్గాలలో అర్హులైన, కష్టపడిన ఎస్సీ సామాజిక వర్గాలకు స్థానిక ఎమ్మెల్యేల సూచనలు, అర్హులైన వారినీ అధికారులు ఎంపిక చేస్తారన్నారు. భూమి కొనుగోలు పథకం ద్వారా భూమి ఇప్పిస్తాను అని గాని లేకపోతే తక్కువ ధరకే భూములు కొనుగోలు చేయండి ఎస్సీ కార్పొరేషన్ వారు నాకు తెలుసు కోట్ల రూపాయలు వచ్చే విధంగా చూస్తానని రైతులను మోసం చేయటం, లోన్స్ కొరకు ఎస్సీ లు దళారులను, మోసగాళ్లకు నమ్మి నష్టపోవద్దని తెలియజేశారు. పైన తెలిసిన మోసాలు మీ దృష్టికి వచ్చినట్లయితే ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గా ఉన్న నా దృష్టికి కానీ, లేకా స్థానిక ఎమ్మెల్యే దృష్టికి గాని తీసుకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఇంత పెద్ద బడ్జెట్‌ను ఎస్సీలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 50 మందికి అన్నదానం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 16)
కనిగిరిలోని అన్న క్యాంటీన్‌లో సోమవారం ఉడుముల లక్ష్మీనారాయణరెడ్డి 50 మందికి టోకెన్ టికెట్స్, స్వీటు, ఒక అరటిపండు, మిక్సర్, ఉచితంగా ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ సందర్భంగా దాత లక్ష్మీనారాయణరెడ్డి కి వారు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# రాష్ట్ర బడ్జెట్ పై సర్వత్రా హర్షం

## దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన
## బలహీన వర్గాల ఆకాంక్షాలకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు
## మీడియా సమావేశంలో టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, ఫిబ్రవరి 16)
రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించేలా, భవిష్యత్ కు భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందని యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. 2026-2027 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పై మీడియా సమావేశంలో ఎరిక్షన్ బాబు మాట్లాడారు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాన్ని సాకారం చేసే దిశగా వేసిన బలమైన అడుగు ఈ బడ్జెట్ అన్నారు. విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, జల వనరులు, రహదారులు, పట్టణ పరిపాలన, పర్యాటకం వంటి శాఖలకు భారీగా నిధులు కేటాయించడం అభివృద్ధి, సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ముఖ్యంగా బడ్జెట్ లో సాగునీటి రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ రూ.18,224 కోట్లు కేటాయించడం శుభ పరిణామమని, వెలుగొండ ప్రాజెక్టు కల త్వరలోనే సాకారమవుతుందని అన్నారు. సామాన్యుల అవసరాలు మొదలు రాష్ట్ర దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకు నిధుల కేటాయింపుపై బడ్జెట్ లో ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. బడ్జెట్ కేటాయింపుల ద్వారా పీపుల్స్ ఫస్ట్ అనే వాస్తవికతను ప్రజల కళ్లకు కట్టారని అన్నారు. బడుగు బలహీనవర్గాల ప్రజల ఆకాంక్షలను ఆవిష్కృతం చేసేలా బడ్జెట్ రూపొందించిన మంత్రి పయ్యావుల కేశవ్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎరిక్షన్ బాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో యర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టీడీపీ అధ్యక్షులు చిట్యాల వెంగల్‌రెడ్డి, పోట్ల గోవిందు, షేక్ మాబు, మేకల వలరాజు యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, సర్పంచ్ మంత్ర నాయక్, పాలడుగు వెంకట కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటలను ప్రోత్సహించండి రైతు ఆదాయాన్ని పెంచండి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు
## వినుకొండను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలి
## వ్యవసాయ ఉద్యోగులు బాధ్యతగా పనిచేయాలి



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 16)
ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం ద్వారా రైతులకు అధిక ఆదాయం కల్పించవచ్చని ఆ దిశగా వ్యవసాయ శాఖ ఉద్యోగులు పనిచేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సూచించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ఉద్యోగులతో సోమవారం తన కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవి మాట్లాడుతూ తక్కువ నీటితో, తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందటానికి ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించడం చాలా అవసరం అన్నారు.గ్రామీణ స్థాయిలో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఉద్యాన పంట సాగు ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినుకొండ నియోజకవర్గం లో పండ్ల తోటల సాగుకు సారవంతమైన భూములు ఉన్నాయని, బోర్లు, బావులు నీటి వనరు ఉన్న భూముల్లో ఉద్యాన పంట సాగుకు రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పండ్ల తోటలు, కూరగాయలు, పూల తోటల సాగుకు ప్రభుత్వం ఉద్యాన అభివృద్ధి పథకం ద్వారా రాయితీలు అందిస్తుందని, మొక్కలు, డ్రిప్ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందజేస్తూ ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచి క్షేత్రస్థాయిలో ఉద్యాన పంట సాగును పెంచే విధంగా పనిచేయాలన్నారు. పండ్లు, కూరగాయల పంట సాగుతో ఎకరానికి 2 నుంచి 3 లక్షల ఆదాయం పెరిగే అవకాశం ఉందన్నారు. క్షేత్రస్థాయి వ్యవసాయ ఉద్యోగులు అవకాశం ఉన్న ప్రాంతాల్లో రైతుల చేత ఉద్యాన పంటలు వేయించి అధిక ఆదాయాన్ని పెంచి వారి కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. పేదరికం లేని సమాజాన్ని స్థాపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఆ దిశగా పయనిస్తుందన్నారు. ఉద్యాన పంట సాగును పెంచడంలో బాధ్యతగా పనిచేసే, ప్రతిభను కనపరిచిన ఉద్యోగులను అవార్డులు, క్యాష్ రివార్డులతో ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు.



# ఈ ఏడాది ఈ ప్రాంతానికి కలిసి వచ్చింది

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)
ఈ ఏడాది ఈ ప్రాంతానికి అన్ని రకాలుగా కలిసి వచ్చిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం పొదిలిలో అత్యంత వైభవంగా జరిగే రథోత్సవానికి విచ్చేసిన ఆయన రథ నిర్మాణ దాత సామంతపూడి నాగేశ్వరరావు అడితిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాటాడారు. ఈ ఏడాదిలో మార్కాపురం ప్రత్యేక జిల్లా ఏర్పాటు, త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం వంటి శుభసూచికమన్నారు. రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ నియోజకవర్గానికి రావడం తద్వారా వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పన, కేంద్రం హార్టికల్చర్ హబ్‌కి ఇచ్చిన 30 వేల కోట్లు రూపాయల్లో మన జిల్లా కూడా ఉండటం తద్వారా త్వరలోనే ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిడిపి పొదిలి ఏఎంసి ఛైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసా, కాటూరి వెంకట నారాయణ బాబు, తెలుగురైతు రాష్ట్రకార్యదర్శి ఆవులూరి యలమంద, మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మాజీ శివాలయం ఛైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ భాష, జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, గొట్లగట్టు సర్పంచ్ పెరికె సుఖదేవ్, కొనకనమిట్ల మండలపార్టీ మాజీ అధ్యక్షులు తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పోలేరమ్మ ఆలయ దేవస్థాన ఛైర్మన్ ముని శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేలాది మందికి అన్నసంతర్పణ కిటకిటలాడిన గొపాలక్రిష్ణా డాల్ మిల్

## రథోత్సవం సందర్భంగా ప్రతిఏటా అన్నదానం
## భక్తుల ఆకలి తీరుస్తున్న గునుపూడి చారిటబుల్ ట్రస్ట్



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)
పొదిలి శ్రీ పార్వతీ సమేత శ్రీ నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా వచ్చిన భక్తులకు గునుపూడి వరలక్ష్మమ్మ, సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేలాది మంది భక్తులకు ఆకలి తీర్చారు. స్థానిక చిన్నబస్టాండ్ సెంటర్లోని గొపాలక్రిష్ణా డాల్ మిల్‌లో ఏర్పాటు చేసిన అన్నదాన కేంద్రానికి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పురస్కరించుకుని రథోత్సవానికి వస్తున్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ట్రస్ట్ ప్రతినిధులు జి సి సుబ్బారావు, గునుపూడి మధుసూదన్‌రావు, గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తుల ఆకలి తీరుస్తున్న ట్రస్ట్‌కు భక్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నులిపురుగు నివారణకు మాత్రలు పంపిణీ

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)
బాపట్ల జిల్లావ్యాప్తంగా నులిపురుగుల నివారణకు మంగళవారం ఉచితంగా మాత్రలు పంపిణీ చేయనున్నారు. ప్రధానంగా ఈ నులిపురుగులు చిన్నారులలో రక్తహీనతకు దారితీస్తాయి, శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకంగా మారతాయి ,కడుపులో నొప్పి, మంట, వికారము కలిగిస్తాయి. దీనివల్ల ఆహారం సహించదు ,ఆకలి ఉండదు, శారీరక మానసిక ఎదుగుదల లోపాలు కలుగుతాయి, వ్యాధి నిరోధక శక్తి తగ్గుతుంది. ఈ నులిపురుగుల నివారణ కేవలం ఒకే ఒక ఆల్బెండజోల్ మాత్రం మింగించడం వలన దీనిని నివారించవచ్చు. కాబట్టి ప్రతి ఒక్కరు ఒక సంవత్సరము నుండి 19 ఏళ్లలోపు పిల్లలకు ఈ ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనం తర్వాత చప్పరించే విధంగా చూడాలన్నారు. జిల్లాలో మొత్తము 3,29,850 మంది చిన్నారులకు నులిపురుగుల మందు పంపిణీ చేయబడుతుందన్నారు. 17వ తేదీ మంగళవారం అనారోగ్య కారణంగా ఈ మాత్రలు తీసుకొనని పిల్లలకు ఫిబ్రవరి 24వ తేదీన మింగించడం జరుగుతుంది. కాబట్టి ప్రతి విద్యార్థిని, విద్యార్థులు అందరూ ఈ మాత్రను తీసుకునే విధంగా ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్ విజయమ్మ కోరారు.

## రథోత్సవంకు వచ్చిన భక్తులకు బాదంపాలు పంపిణీ





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)
రథోత్సవానికి వచ్చిన భక్తులకు అవోపా తరపున బాదంపాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దివ్వెల కోటేశ్వరరావు, కార్యదర్శి పి నాగేశ్వరరావు, ట్రెజరర్ పైడిమర్రి శ్రీనివాసరావు, మహిళా విభాగ్ ట్రెజరర్ పందిటి సుజాత, జాయింట్ సెక్రెటరీ కొత్తూరి సుధీర్, అవోపా సభ్యులు చావ్లా మాల్యాద్రి, పాదర్తి నారాయణ, పేర్ల కోటేశ్వరరావు, కంకణాల వెంకటేశ్వర్లు, కొలిపాకుల బాలకృష్ణ, భూమా రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి గ్రూపు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సురెన్స్ చెక్కు అందజేత

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)
మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి గ్రూపు పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సురెన్స్ చెక్కును ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అందజేసారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత పోలీస్ కుటుంబానికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ చెక్కును సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు. ఆర్మడ్ రిజర్వ్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తు 01.11.2025న మృతి చెందిన స్వర్గీయ యం నిరీక్షణ బాబు, సతీమణి రత్నకుమారికి రూ.20,37,000 చెక్కును అందజేసారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంకిత భావంతో విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మరణించడం బాధాకరమన్నారు. పోలీస్ శాఖాపరంగా అందాల్సిన ఇతర ప్రయోజనాలు త్వరలోనే అందేలా చూస్తామని, మృతి చెందిన కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏదైనా సమస్య ఉన్న నేరుగా తనను కలవవచ్చునని వారి కుటుంబ సభ్యులకు ఎస్పీ భరోసా కల్పించారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 16)
ఆదివారం రాత్రి 10.30 గంటల సమయంలో పామూరులోని ద్వారకా లాడ్జి నందు పేకాట ఆడుతున్న పది మందిని ఎస్ఐ అనూక్ వారి పోలీస్ బృందం అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.28,570 సీజ్ చేశారు. అనంతరం వారి పై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# అక్షరాంధ్ర కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)
అక్షరాంధ్ర కార్యక్రమాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి, పంచాయతీల అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. అక్షరాంధ్ర, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీల అభివృద్ధి, డిఆర్‌డిఏ, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీల అభివృద్ధిపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వయోజన విద్య ప్రతిరోజు సమర్థంగా కొనసాగించాలని కలెక్టర్ చెప్పారు. ప్రతిరోజు చదువు చెప్పడం, వర్క్ సీట్లు రాయడం, విద్యా బోధనపై వీడియోలు సెండ్ చేయడం విధిగా జరగాలని ఆదేశించారు. 381 సచివాలయాలలో జరిగే అక్షరాంధ్ర కార్యక్రమాలను తప్పనిసరిగా ఏపీఎంలు, ఎంపీడీవోలు తనిఖీలు చేయాలన్నారు. విధులపట్ల నిర్లప్తం వహించరాదన్నారు. చీరాలలో సక్రమంగా జరగకపోవడం ఏమిటని నిలదీశారు. గ్రామీణ ప్రాంతాలలో ఇంటింటా చెత్త సేకరణ పక్కాగా జరగాలని కలెక్టర్ ఆదేశించారు. బహిరంగ మలవిసర్జన అరికట్టడంలో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఇంటి పన్నులు రూ.38.61 కోట్లు, నీటి పన్నులు రూ.6.03కోట్లు వసూలు చేయాలని లక్ష్యాలు అధిగమించాలన్నారు. పంచాయతీల అభివృద్ధి కొరకు అన్ని రకాల పన్నులు సరైన పద్ధతులు వసూలు జరిగేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. గ్రామాలకు ఆర్థిక వనరులు పెరిగేలా కృషి చేయాలన్నారు. స్వామిత్వ సర్వేలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. నిర్వహించాలన్నారు. డ్వాక్రా మహిళల ఆర్థిక అభివృద్ధి కొరకు రూ.762 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ కి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రస్తుతం రూ.147 కోట్లు మాత్రమే మహిళలకు పంపిణీ చేయడంపై ఆరా తీశారు. అలాగే శ్రీనిధి రుణాలు లక్ష్యాలను చేరుకోక పోవడంపై ప్రశ్నించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలోని డిఆర్డిఏ అధికారులు వీటిని విస్మరించి ఏం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఏపీఎం ల పనితీరు సరిగా లేదని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. పద్ధతి మార్చుకోకపోతే క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. కొల్లూరు, చుండూరు మండలాలలో అన్నింటిలోనూ దిగువగా ఉండడంపై నిలదీశారు. మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు స్థాపించాలనే ప్రభుత్వ ఉద్దేశాన్ని విస్మరించడం మంచి పద్ధతి కాదన్నారు. మహిళల అభ్యున్నతికి సహకరించాలని పలు సూచనలు చేశారు. ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వాటికి అనుసంధానించాలన్నారు. రూ.1.80కోట్లు ఆదర్శ గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు కాగా తక్షణమే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జలజీవన్ మిషన్ కింద తాగునీటి సరఫరా పైపు లైన్ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. బాపట్లలో పురోగతి తక్కువగా ఉండడంపై ఆరా తీశారు. తాగునీటి పరీక్షల నమూనాల సేకరణ నూరు శాతం జరగాలన్నారు. బాపట్ల, చుండూరు మండలంలో సరిగా లేకపోవడంపై నిలదీశారు. సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. అమర్తలూరు మండలంలో పురోగతి లేకపోవడంపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఇన్చార్జి డిఆర్ఓ లవన్న, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు, డిఆర్డిఏ పిడి బి సింగయ్య, వయోజన విద్య జిల్లా కోఆర్డినేటర్, ఎంపీడీవోలు, ఏపీఎంలు, ఇంజినీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో బాపట్ల జిల్లా టాప్ 1లో ఉండాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)
ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో బాపట్ల జిల్లా టాప్ 1లో ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షలు, ఆధార్ కార్డుల నవీకరణ అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించడానికి వంద రోజులు, 75 రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. విద్యా రంగంలో బాపట్ల టాప్ లో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలల్లోని విద్యార్థుల ఆధార్ నవీకరణ ప్రక్రియ నూరు శాతం పూర్తి చేయాలన్నారు. అపార్ ఐడి నమోదులో జాప్యం చేయరాదన్నారు. విద్యార్థులకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు తప్పనిసరిగా పంపిణీ చేయాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మంచిగా చదవగలరన్నారు. డ్రాప్ అవుట్స్ అరికట్టాలని సూచించారు. బాపట్ల మండలంలో 228 మంది విద్యార్థులు డ్రాప్ అవుట్స్ ఉండడంపై ఆరా తీశారు. సచివాలయాల పరిధిలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. కర్లపాలెంలో 60 శాతం తక్కువగా ఉండడం ఏమిటని నిలదీశారు. ఈ సర్వే రెండు రోజుల్లో 85 శాతానికి చేరుకోవాలన్నారు. పన్నుల రూపంలో సచివాలయాలకు వచ్చే నగదును తక్షణమే ప్రభుత్వ ఖజానాలో జమ చేయాలన్నారు. ఈ సమావేశంలో డిఇఓ శ్రీనివాస్ సింగ్, ఇంటర్మీడియట్ బోర్డ్ జిల్లా అధికారి జుబేర్, సచివాలయాల ఇన్చార్జి విజయలక్ష్మి, సచివాలయాల కోఆర్డినేటర్ యశ్వంత్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు వేగంగా పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)
ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను అధికారులు వేగంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. ఉపాధి హామీ పథకం, గృహ నిర్మాణాల పథకాల అమలుపై జిల్లా, మండల స్థాయి అధికారులతో సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. వేసవిలో ఉపాధి హామీ పథకం పనులను విరివిగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. నిరుపేద కుటుంబాలకు వందరోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఉపాధి పనులు మార్టూరు, వేటపాలెం మండలాలలో సక్రమంగా జరగకపోవడంపై అధికారులను నిలదీశారు.

ఆ మండలాలలో సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారిని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలు, పథకాలను నిరుపేదలకు అందించాలన్నారు. కూలీలను సమకూర్చడంలో కారంచేడు మండలం జిల్లాలో చివరగా ఉండడంపై ఆరా తీశారు. 414 పశువుల షెడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, ఆర్థిక సంవత్సరం ముగియనున్నప్పటికీ పూర్తి చేయకపోవడం ఏమిటన్నారు. పర్చూరులో పనులు మొదలు కాకపోవడం ఏమిటని ప్రశ్నించారు. గృహ నిర్మాణాలలో 90 రోజులు పని దినాలు ఉపాధి హామీ పథకం కింద పనులు కచ్చితంగా కల్పించాలన్నారు. వేసవి నేపథ్యంలో పనులు వేగంగా చేపట్టాలన్నారు. మొక్కలు నాటడంలో నగరం మండలం వెనుకబాటుపై ప్రశ్నించారు. గృహ నిర్మాణాలలో ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. యద్దనపూడి మండలంలో 40 గృహాలను ఉగాది నాటికి పూర్తి చేయాలని లక్ష్యాలపై దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు చేరుకునేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలన్నారు. పి ఎం ఏ వై పథకంలో పట్టణ ప్రాంతాలలో 61 గృహాల నిర్మాణాలలో పెండింగ్ లో ఉండడంపై ఆరా తీశారు. 17,307 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో డ్వామా పిడి విజయలక్ష్మి, గృహనిర్మాణ శాఖ పిడి వెంకటేశ్వరరావు, పశు సంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### వెలుగు డిఆర్డిఏ ఆధ్వర్యంలో రైతులకు గోతాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, ఫిబ్రవరి 16)
రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్లే నిజమైన రైతులకు న్యాయం జరుగుతోందని మండల టీడీపీ అధ్యక్షుడు పోద వీరయ్య చౌదరి అన్నారు. సోమవారం మండల వెలుగు డిఅర్డి కార్యాలయంలో ఎపిఎమ్ సుబ్బారావు అధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ బి సింగయ్య, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పోద వీరయ్య చౌదరి గోతాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడి బి సింగయ్య మాట్లాడుతూ మండలంలోని రైతులు అత్యధికంగా శనగలు, జొన్న ,వరి, రాగులు మొదలైన పంటలు పండించటం జరిగిందన్నారు.సదరు పంటలకు గిట్టుబాటు ధర వచ్చేలా మహిళా రైతు ఉత్పద్దాల సంఘం పనిచేస్తుందని గిట్టుబాటు ధరతో పాటు వ్యవసాయానికి కావలసిన పరికరాలను తక్కువ ధర, అద్దె రూపంలో అందిస్తుందని తెలిపారు. పంట పట్టుబడికి అవసరమైన గోతాలను మార్కెట్ రేట్ కంటే తక్కువ రేటుకి మహిళా రైతు ఉత్పద్దాల సంఘం అందిస్తుందని దినిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోద వీరయ్య మాట్లాడుతూ ఇలాంటి పథకాలను రైతుల ముగింటకు తీసుకొస్తున్నందుకు వెలుగు సిబ్బందికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియాజేసారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రవీంద్ర, ఎపిఎం సుబ్బారావు, గ్రామ సర్పంచ్ రాయని అత్మరావు, మండల సమాఖ్య అధ్యక్షులు ఎం శారదమ్మ, ఎఫ్ఈఓ అధ్యక్షులు అంజనీ దేవి, టీడీపీ సీనియర్ నాయకులు శీను, సందు శీను, వడ్లముడి సత్యం, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

## బండలాగు పందెం పోటీలు ప్రారంభించిన టీడీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, సిఎస్‌పురం, ఫిబ్రవరి 16)
మహాశివరాత్రి సందర్భంగా కోయిలంపాడు గ్రామంలో నిర్వహిస్తున్న బండలాగు పందెం పోటీలను మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి, ఇతర టిడిపి నాయకులు సోమవారం ప్రారంభించారు.

# ప్రజా ప్రతినిధుల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)

మీ శాఖలకు సంబంధించి ప్రజా ప్రతినిధులు నుండి వచ్చిన అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కరం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారులు చెప్పే సమస్యలను వింటూ వారి నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావనలు అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 మంది ఎమ్మెల్యేలు, మంత్రి, యంపి, జిల్లా ఇంచార్జి మంత్రి ద్వారా మీ శాఖలకు సంబందించి అర్జీలు వచ్చి ఉంటే వాటిని వెంటనే పరిశీలించి పరిష్కరం చూపాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మీ శాఖల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులు పూర్తిస్థాయిలో జరిగినను, జరుగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనులు వివరాలు, మీ శాఖల ద్వారా ఇంకా ఎలాంటి పనులు చేస్తే ప్రజలు సంతృప్తి చెందుతారు,ఎలాంటి సమస్యలు ఉన్నాయి వంటి వివరాలు వెంటనే సిపిఓకు అందజేయాలన్నారు. పర్యాటక శాఖ ద్వారా జరుగుతున్న పనులు వెంటనే పూర్తిస్థాయిలో జరిగిగితే పర్యాటకలకు ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, సిపిఓ ఏఎస్ రాజు, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్ పి డిలు, గృహ నిర్మాణ సంస్థ, విజయలక్ష్మి, సింగయ్య, పాల్, రాధమాధవి, వెంకటేశ్వరరావు, మార్క్ ఫెడ్ డియం కరుణశ్రీ, డిసిహెచ్ ఎస్ పద్మావతి, డిటిసి పరందామరెడ్డి, జియం డిఐసి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిపిఓ యల్ ప్రభాకర్‌రావు, డిఈఓ శ్రీనివాస్, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీలా, అబ్బులు, డి యల్‌డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని అభినందించిన ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 16)

మహాశివరాత్రి మహోత్సవాల సందర్భంగా శ్రీశైలం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి వారి దర్శనార్థం పాదయాత్రగా వెళ్తున్న శివభక్తుల ఆరోగ్య పరిరక్షణ కోసం గావవ గ్రాష్ట్రుతీఖు సహకారంతో ఏలూరి లక్ష్మీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్ద దోర్నాల పట్టణంలో ఈ నెల 14వ తేదీ నుండి ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించిన విషయం తెలిసిందే. భక్తుల ఆరోగ్యాన్ని కాపాడే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మహత్తర సేవా కార్యక్రమం భక్తులకు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తోంది. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యుడు, బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మెడికల్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పెద్ద దోర్నాలలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంపు యొక్క ముఖ్య ఉద్దేశ్యం, భక్తులకు అందిస్తున్న వైద్య సేవలు, ఉచిత మందుల పంపిణీ, వైద్య పరీక్షలు తదితర వివరాలను ఎమ్మెల్యేకి వివరంగా తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమం గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే కందుల.. ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు. మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్రగా వెళ్లే శివభక్తులకు వైద్య సేవలు అందించడం ఒక గొప్ప సేవా కార్యక్రమమని, భక్తుల ఆరోగ్య రక్షణ కోసం ట్రస్ట్ తీసుకున్న ఈ కార్యక్రమం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భక్తుల పట్ల సేవాభావంతో పనిచేస్తున్న ట్రస్ట్ సభ్యుల సేవాస్ఫూర్తి ప్రశంసనీయమని, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ చైర్మన్ రీ గుంటక సుబ్బారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు కాకర్ల శ్రీనివాసులు, ట్రస్ట్ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు. శివుని దివ్య ఆశీస్సులతో, "మానవ సేవే మాధవ సేవ" అన్న భావనతో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపు భక్తుల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ సేవాస్ఫూర్తికి నిదర్శనంగా నిలుస్తోంది.

# విజయవంతంగా ముగిసిన పాకాల బీచ్ ఫెస్టివల్

### సహకరించిన ప్రజలకు, సిబ్బందికి అభినందనలు
### ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు
### కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల నడుమ విజయవంతంగా ముగిసిన పాకాల బీచ్ ఫెస్టివల



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, ఫిబ్రవరి 16)

పాకాల బీచ్ ఫెస్టివల్‌లో సమర్థవంతంగా విధులు నిర్వహించిన పోలీస్ సిబ్బందితో పాటు సహకరించిన ప్రజలను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు అభినందించారు. పాకాల బీచ్ ఫెస్టివల్‌ను రెండు రోజుల పాటు అహర్నిశలు కృషి చేసి విజయవంతంగా నిర్వహించిన పోలీస్ అధికారులు, సిబ్బంది, ట్రైనీ కానిస్టేబుళ్లు, హోమ్ గార్డులు, ఎన్‌సీసీ విద్యార్థులను ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఇరుకైన, సింగిల్ రోడ్ ప్రవేశ మార్గాల్లో ట్రాఫిక్‌ను సమర్థవంతంగా నియంత్రించడం, వీవీఐపీ, విఐపీల కదలికలను సమన్వయం చేయడం, వినోద కార్యక్రమాలు జరిగిన ప్రాంతాల్లో ఎక్కువ మంది సందర్శకుల భద్రతను కల్పించమన్నారు. ముందస్తు ప్రణాళిక, 24 గంటల నిఘా మరియు సముద్రతీర రక్షణ చర్యల వల్ల ఎటువంటి అవాంఛనీయ సంఘటన కూడా చోటుచేసుకోలేదన్నారు. ఎక్కువ మంది ప్రజలు రావటం, ప్రత్యేక కార్యక్రమాలు, వీఐపీ ల రాకపోకలు ఉన్నప్పటికీ సమగ్ర ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణ, సముద్రతీర భద్రత, భారీ సంఖ్యలో ప్రజలను క్రమబద్ధీకరించడంలో ప్రతి అధికారి సమన్వయంతో పనిచేశారని అన్నారు. భద్రతా ఏర్పాట్లలో సీసీ కెమెరాల, డ్రోన్ కెమెరాలు, ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, తక్షణ స్పందన బృందాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ట్రాఫిక్ మళ్లింపులు, పార్కింగ్ సౌకర్యాలు, ప్రజలకు పబ్లిక్ అట్రాసింగ్ సిస్టం ద్వారా సూచనలు చేశామన్నారు. ప్రజల సహకారం వల్లే కార్యక్రమం సజావుగా పూర్తయిందని పేర్కొంటూ, జిల్లా పోలీస్ శాఖకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అన్ని విభాగాల సమిష్టి కృషితో ఈ కార్యక్రమం శాంతియుతంగా, సజావుగా మరియు విజయవంతంగా నిర్వహించబడిందన్నారు.

# మండల స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలి

### ప్రజా సానుకూలతలో జిల్లా టాప్ 3లో ఉండాలి
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 16)

మండల స్థాయి అధికారులు అందరూ సమిష్టిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ నందు జిల్లా స్థాయి అధికారులతో, మండల స్థాయి అధికారులతో, పిజిఆర్ఎస్ ప్రజా సానుకూలత ఫారం 6, 7, 8 యూనిఫైడ్ సర్వే, రీసర్వే, వంటి వివిధ అం శాలకు సంబంధించి వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్, ప్రజా సానుకూలత, ఫారం 6, 7, 8, యూనిఫైడ్ సర్వే, రీసర్వే, పింఛన్లు పంపిణీ, ఇంటింటి నుండి చెత్త సేకరణ వంటి అంశాలకు సంబంధించి రాష్ట్ర స్థాయిలో బాపట్ల జిల్లా నెం.1లో ఉండేలా మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలన్నారు. అన్నింటిలో మొదటి స్థానంలో ఉన్న 5 మండలాలకు సంబంధించిన అధికారులను ఆదర్శంగా తీసుకొని చిట్టచివరిగా ఉన్న ఐదు మండల స్థాయి అధికారులు పనిచేయాలన్నారు. ఎలక్షన్స్ 6, 7, 8 ఫారంలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిశీలించి పెండింగ్ లేకుండా పరిష్కరం చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులకు సంబంధించి నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయాలని తహశీల్దార్‌లను, ఎంపీడీఓలను ఆదేశించారు. ఆర్డీఓలు నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు మండలాలలో పర్యటించి మండల స్థాయి అధికారులు ఎందులో వెనకబబడి ఉన్నారాని పరిశీలించి వెనుకబడిన అధికారుల కు అవగాకన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డాక్టర్ ఎస్ విజయమ్మ, సి పిఓ ఏఎస్ రాజు, పిడిలు, డ్వామా, డిఆర్డీఏ, మెప్మా, ఐసిడిఎస్, గృహ నిర్మాణ సంస్థ విజయలక్ష్మి, సింగయ్య, పాల్, రాధమాదవి, వెంకటేశ్వరరావు, మార్క్‌ఫెడ్ డి యం కరుణశ్రీ, డిసిహెచ్ఎస్ పద్మావతి, డిటిసి పరందామరెడ్డి, జి యం డిఐసి రామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిపిఓ యల్ ప్రభాకర్‌రావు, డిఈఓ శ్రీనివాస్, బిసి, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు శివలీలా, అబ్బులు, డియల్‌డిఓ విజయలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పేద రోగులకు ఆపన్న హస్తం స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్




(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 16)

కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ–పరమార్థంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, "పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన అనేక మంది రోగులు, వారి బంధువులు, అలాగే ఆహార వసతి లేక ఇబ్బందిపడే పేదవారు ప్రతి సోమవారం జరిగే ఈ సేవలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది స్నేహహస్తం సభ్యులు గౌస్, లక్ష్మణాచారి, కిషోర్ బాబు, మెర్లిన్ కాసింపీరా, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి శాంతి కల్యాణం

### నేత్ర శోభితంగా హరిహర క్షేత్రం
### దేవ దేవుని కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలు సమర్పించిన మాజీ మంత్రి శిద్దా రాఘవ రావు దంపతులు






(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 16)

మహా శివరాత్రి సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షత్రంలో శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు స్వామి వారికి మధుపర్కాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఉభయగోదావరి గోదావరీ జిల్లాకు చెందిన వేద పండితులు ప్రవీణ్ శర్మ బృందం శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు నిర్వహించారు శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి శాంతి కల్యాణం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు కల్యాణ వేదికను విశేష పూలతో అలంకరించారు. స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది. వేద మంత్రాల, మంగళ వాయిద్యాలతో కళ్యాణ సంబరాలు అంబరాన్ని తాకింది. ఆది దేవుని కల్యాణం తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కల్యాణం అనంతరం స్వామి వారికి ఊంజల్ సేవ, ఏకాంత సేవ నిర్వహించారు. శ్రీ నగరేశ్వర స్వామి ఆలయ అర్చకులు శ్రీ హరికృష్ణ శర్మ బృందం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి వెంకట కుమరాచార్యులు, స్వామి వారి కల్యాణం ఏర్పాటు నిర్వహించారు. శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందజేసారు.

# తౌషిక్ మరణ ఘటనలో న్యాయం చేయాలి

ఒంగోలు కలెక్టరేట్ వద్ద రాస్తారోకో
మద్దతు తెలిపిన దళిత, విద్యార్థి సంఘాలు
మూడు గంటల ట్రాఫిక్ జామ్‌తో అల్లాడిపోయిన వాహనదారులు
డిఆర్ఓ ఓబులేసు, ఒంగోలు డిఎస్పీ రాయపాటి రాక
నీలం సూచనతో సింగరాయకొండ
ఎస్ఐని కేసు ఇన్వెస్టిగేషన్ నుండి మార్చి
వేరే ఎస్ఐకి అప్పచెప్తామని
ఒంగోలు డిఎస్పీ, డిఆర్ఓ బాధితులతో కలెక్టరేట్లో సమావేశం
డిప్యూటీ డీఈవోతో విచారణ జరిపించాలని నీలం డిమాండ్







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)
శనివారం సింగరాయకొండలో చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్‌లో అనుమానాస్పద స్థితిలో మరణించిన ఆరవ తరగతి విద్యార్థి సయ్యద్ తౌషిక్ కేసులో కోచింగ్ సెంటర్ నిర్వాహలను అరెస్టు చేయాలని ఒంగోలు కలెక్టరేట్ ఎదుట సోమవారం తైషిక్ బంధువులు రాస్తారోకో చేశారు. తౌషిక్ బంధువులు రోడ్డుకు రెండు వైపులా పడుకొని దాదాపు మూడు గంటలపాటు రాష్ట్ర రోక చేశారు. సుమారు గంటసేపు పోలీసులు ఎవరు ఈ ప్రక్కకు రాలేదు. ఈ నిరసనను పట్టించుకోలేదు. ఒంగోలు టూ టౌన్ నుంచి ఒక మహిళా కానిస్టేబుల్ రమణ అనే మహిళ కానిస్టేబుల్ వచ్చి న్యాయం కోసం ఎర్రని ఎండలో పడుకొని నిరసన వ్యక్తం చేస్తున్న హతుడి తల్లి మౌలాలినీ బలవంతంగా లాగే ప్రయత్నం చేసింది. స్థానికంగా అక్కడే ఉన్న దళిత నాయకులు బాధితులపై పోలీస్ దౌర్జన్యాన్ని వ్యతిరేకించి ముస్లిం మహిళల ఆందోళనకు మద్దతు తెలిపారు. ఇంతలో ఎస్ఎఫ్ఐ, ఆర్ ఎస్ యు, ఎన్ ఎస్ వై విద్యార్థి సంఘ నాయకులు కూడా వచ్చి ఈ ఆందోళనకు మద్దతు తెలిపారు . అంతట దళిత నాయకులు నాగేంద్రరావు ముస్లింల ఆందోళనను పరిష్కరించాలని వారితో చర్చించాలని ప్రకాశం జిల్లా డిఆర్ ఓబులేసుకు , ఒంగోలు డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావుకు ఫోన్ చేసి చెప్పారు. అంతకుముందు ఈ కేసులో సింగరాయకొండ ఎస్సై మహేంద్రా, సింగరాయకొండ సిఐ హాజరత్తయ్య మేము చైతన్య నవోదయ కేసు పెట్టము అని, మీకు దిక్కున చోట చెప్పుకోమని తమను బెదిరించారని అందుకే న్యాయం కోసం ఒంగోలు కలెక్టరేట్ ముందు నిరసన చేస్తున్నామని బాధిత ముస్లిములు దళిత నేత నీలం నాగేంద్రరావుకు తెలిపారు. అంతట నీలం నాగేంద్రరావు సింగరాయకొండ సిఐ హజరత్ ఫోన్ చేసి బాధితులతో పరుషంగా మాట్లాడి సమస్యను పెంచుకోవడం ఎందుకని ప్రశ్నించారు. తాము అలా అనలేదని తాము చాలా సంయవనంతో ఉన్నావని సదరు కాలేజీ పై శనివారం కౌశిక్ బంధువులు దాడి చేసిన తాము సంయవనం ఉన్నామని తెలిపారు. బాధితుల ఫిర్యాదు కేసు నమోదు చేశామని పోస్టార్టం రిపోర్టు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని సెల్ఫోన్లో మాట్లాడిన మాటలను నీలం లౌడ్ స్పీకర్లు ఆందోళనకారులందరకు వినిపించారు. కలెక్టరేట్ ఎదురు ప్రధాన రహదారి మూడు గంటలపాటు రాస్తారోకోతో వాహనదారులు ఇబ్బంది పడటంతో డిఆర్ఓ ఓబులేసు ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు ఒంగోలు వన్ టౌన్ సిఐ నాగరాజు తాలూకా ఎస్సై ఫిరోజ్ మరియు చాలామంది పోలీస్ అధికారులు సమస్య పరిష్కరించేందుకు వచ్చారు. కానీ కౌశిక్ బంధువులు కాలేజీ యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని బెయిలు రాకుండా అడ్డుకోవాలని డిమాండ్ చేయి సాగారు. అంతట దళిత నేత నీలం కౌశిక్ బంధువులకు విద్యార్థి సంఘాల నాయకులకు సర్ది చెప్పి కలెక్టరేట్లో చర్చలకు తీసుకెళ్లారు. డిఆర్ఓ ఛాంబర్ లో జరిగిన చర్చల్లో సింగరాయకొండ ఎస్సై మహేంద్రా ను నీ కేసు దర్యాప్తు నుండి తప్పించి వేరే ఎస్సైని నియమిస్తున్నామని ఒంగోలు డిఎస్పి రాయపాటి శ్రీనివాసరావు తెలిపారు. పోస్టుమార్టం రిపోర్ట్ ప్రకారం నిందితులపై చర్య తీసుకుంటామని కూడా తెలిపారు. అంతట దళిత నేత నీలం నాగేంద్రరావు ఈ కేసులో పోలీసు వైఖరిపై బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నందున డీఈఓ ద్వారా డిప్యూటీ డీఈవోతో విచారణ జరిపించాలని చైతన్య నవోదయ యజమాని రమణారెడ్డి ప్రిన్సిపల్ చైతన్య రెడ్డి మరియు వార్డెన్ బుజ్జి వారిని అరెస్ట్ చేయాలని విద్యార్థి సంఘ నాయకులు దళిత నాయకులు దారా అంజయ్య, న్యాయవాది చేబ్రోలు సృజన్ రాజు మేడికొండ మురళి తదితర ముస్లిమ్స్ నాయకులు డిమాండ్ చేశారు.

## పాగాలంకరణ చూడటం మోక్షదాయకం ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు

పొన్నూరు వేంకట శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)
భూకైలాసంగా విరాజిల్లుతున్న శ్రీశైల పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి రోజు లింగోద్భవ సమయంలో జరిగిన పాగాలంకరణ చూడటం మోక్షదాయకం అని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైల పుణ్యక్షేత్రంలో జరిగిన శివరాత్రి వేడుకల్లో పాగాలంకరణకు ఆయన వ్యాఖ్యాతగా వ్యవహరించారు. శివలీలలు, శివమహత్యం, శ్రీశైలక్షేత్ర వైశిష్టంపై వ్యాఖ్యానం నిర్వహించినట్లు తెలిపారు. వీరితోపాటు వ్యాఖ్యాతలుగా ప్రముఖ పండితులు మహంతయ్య, హయగ్రీవాచార్యులు వ్యవహరించినట్లు తెలిపారు. పొన్నూరు వేంకట శ్రీనివాసులు శ్రీశైల పుణ్యక్షేత్రంలో వ్యాఖ్యాతగా వ్యవహరించటంపట్ల పలు సాహితీ, ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## కనిగిరి విద్యార్థి అనుమానాస్పద మృతి

ప్రత్యేక విచారణ కోరిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 16)
కనిగిరికి చెందిన సయ్యద్ అలీ కుమారుడు కౌషిత్ అనే ఆరవ తరగతి విద్యార్థి సింగరాయకొండలోని శ్రీ చైతన్య నవోదయ కోచింగ్ సెంటర్లో చదువుతూ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన ఘటనపై పూర్తి స్థాయి ప్రత్యేక విచారణ జరపాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్‌ను సోమవారం లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు అధికారికి లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పించిన ఆయన, విద్యాసంస్థలో విద్యార్థి మృతి చెందడం అత్యంత దురదృష్టకరమని, సమాజాన్ని కలచివేసే సంఘటన అని పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా పోలీసులపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పారదర్శక దర్యాప్తు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక పోలీసు అధికారులతో మాత్రమే కాకుండా, ప్రత్యేక విచారణ నిమిత్తం ప్రత్యేక అధికారులను నియమించి ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు జరపాలని ఆయన డిమాండ్ చేశారు. విచారణలో వాస్తవాలను వెలికితీసి, సాక్ష్యాధారాలు సేకరించి బాలుడి మృతికి కారణమైన వారెవ్వరైనా, ఏ స్థాయి వారైనా, వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పోలీసు శాఖ కఠిన చర్యలు చేపట్టి, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ షేక్ తన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థికి నగదు ప్రధానం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 16)
గత సంవత్సరం 10వ తరగతి లో పాఠశాల ప్రథమ, ద్వితీయ స్థానంలో ఫలితాలు సాధించిన విద్యార్థులకు నగదు ప్రధానం చేసిన వెలగపూడి శ్రీనివాసరావు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 10వ తరగతిలో మొదటి స్థానం కనపరిచిన పరిమి రమ్యకు రూ 10 వేల రూపాయలు, ద్వితీయ స్థానం కనబరిచిన దావులూరి మానసాకు రూ 5 వేల రూపాయలు నగదు ప్రధానం చేశారు. వెలగపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులందరూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, స్కూల్ చైర్మన్ చెన్నై పాలెం యానాది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ముస్లింలకు ఉచిత రేషన్ పంపిణి



(షణ్ముఖ వెలుగు, గోపవరం, ఫిబ్రవరి 16)
పవిత్ర రమజాన్ మాసం పురస్కరించుకుని జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో సోమవారం స్థానిక ఫాతిమా మజీద్ ఆవరణంలో సుమారు 320 మందికి పైగా పేద ముస్లిం లకు ఉచిత రేషన్ పంపిణి చేశారు. రేషన్ పంపిణిలో భాగంగా ఒక్కో వ్యక్తికి 23 కిలోల సన్న బియ్యం, ఉప్పు, పప్పు, పిండి, మంచినూనె తదితర వంటసరుకులను అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా మాట్లాడుతు జమాయితే ఇస్లామ్ మాస్క్ ఆద్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం హర్షణీయమన్నారు. భవిష్యత్ లొ పేదలకు మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆయన సూచించారు. అధ్యక్ష కార్యదర్శులు అల్లాబక్ష్, సరిటాల మౌలాలి మాట్లాడుతు తమవలె తమ ఇరుగు పొరుగు వారి కష్ట సుఖాల్లో పాలుపంచు కోవాలన్న ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముహమ్మద్ వారు సెలవిచ్చినట్లుగా పేద ముస్లిం కుటుంబాలకు గత కొన్ని సంవత్సరాలుగా పవిత్ర రమజాన్ మాసం పురస్కరించుకుని పెద్ద ఎత్తున రేషన్ పంపిణి కార్యక్రమం చేపడుతున్నామన్నారు. భవిష్యత్ లో జమాయితే ఇస్లామ్ మాస్క్ అసోసియేషన్ ఆద్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ ఉపాధ్యక్షులు మాబాష,కమిటి సభ్యులు, ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముప్పలపాడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, ఫిబ్రవరి 16)
మండలంలోని ముప్పలపాడు గ్రామంలో వెలిసిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత సంగమేశ్వర స్వామి వారి దేవస్థానంలో, వీరారాంపురం శ్రీ రాజ శ్యామలాంబ సమేత ఓంకారేశ్వర దేవస్థానంలో ఆదివారం తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు తమ కోరికలు నెరవేరినందుకు స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం తీర్థప్రసాదాలు సేకరించారు. భక్తులకు అన్నసంతర్పణ జరిపారు. ఆలయంలో భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి లింగోద్భావ కాలంలో అభిషేకాలు నిర్వహించారని ఆలయ పూజారులు ఇర్లపాటి రాంబాబు , పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ తెలిపారు. ఆలయ పూజారులు శివరాత్రి మహత్యం గురించి తెలిపారు. నందనవనంలో వెలసిన మల్లప్ప స్వామి దేవస్థానంలో ఘనంగా శివరాత్రి వేడుకలు జరిగాయి. ఈరోజు స్వామి వారికి భక్తి శ్రద్ధలతో భక్తులు పొంగళ్ళు సమర్పించారు.




## కొండపి బీసీ బాలుర గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

ప్రిన్సిపాల్ అన్నమ్మ గుడిమెట్ల



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 16)
బడుగు, బలహీన వర్గాల కోసం ఏర్పాటు చేయబడిన పాఠశాలలు మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలు అని టంగుటూరు మండలంలోని కొండేపి మహాత్మా జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జి అన్నమ్మ ఒక ప్రకటనలో తెలియజేసారు. బీసీ సంక్షేమ గురుకుల (బాలుర) పాఠశాల కొండేపిలో 5వ తరగతి (ఇంగ్లీష్ మీడియం) లో ప్రవేశానికి అర్హులైన విద్యారుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ ప్రవేశ పరీక్షలు ప్రస్తుతం 4 వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అని, ఎంపిక విధానం ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయింపు జరుగుతుందని, అలాగే దరఖాస్తు చేసుకోడానికి విద్యార్థి ఆధార్ కార్డు రెండు పాస్ ఫోటోలు , కుటుంబ ఆదాయ ధ్రువీకరణ పత్రం , కులం సర్టిఫికేట్, స్టడీ సర్టిఫ్ కెట్. (4 వతరగతి) ఉండాలని ప్రిన్సిపాల్ జి. అన్నమ్మ పేర్కొన్నారు. వివరాలకు 9705432252 నెంబరును సంప్రందించివచ్చు అని తెలియజేశారు. టంగుటూరు కేంద్రంగా నిర్వహిస్తున్న కొండెపి బీసీ గురుకుల పాఠశాల నందు 5వ తరగతిలో 40 సీట్లు, 6 వతరగతిలో 56 సీట్లు, 7వ తరగతిలో 34 సీట్లు, 8వ తరగతిలో 27 సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలియజేశారు. నేటి కాలంలో కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యభోధన, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు, నాణ్యమైన భోజనాన్ని అందించడం వలన గురుకుల పాఠశాల ప్రవేశానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి అని ఆమె తెలిపారు. ఆసక్తి గల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్ ద్వారా లేదా నేరుగా పాఠశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ఇండో-అమెరికా ఒప్పందాలు రైతాంగానికి చేటు

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

ఇండో–అమెరికా ఒప్పందాలు రైతాంగానికి చేటని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి అన్నారు. సోమవారం సుందరయ్య భవనం నందు నిర్వహించిన సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి రమాదేవి మాట్లాడుతూ రైతులను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వంచించారని, దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులు మరియు పరాయి దేశాల చేతుల్లోకి అప్పగించే విధంగా పాలన కొనసాగుతోందని తీవ్రంగా ఆరోపించారు. ఈ అంశం తాత్కాలిక రాజకీయ విమర్శ మాత్రమే కాదని, అన్నదాతల భవిష్యత్తు మరియు భారత వ్యవసాయ రంగ స్వావలంబనకు సంబంధించిన అత్యంత కీలకమైన సమస్య అని ఆమె పేర్కొన్నారు. భారత వ్యవసాయ పరిశ్రమలపై పరాయి దేశాల పెత్తనం కొనసాగించేందుకు అనుమతిస్తారా అని ఆమె ప్రశ్నించారు. పత్తి రైతులు మరియు ఎగుమతిదారుల ప్రయోజనాలను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె




ధ్వజమెత్తారు. ఇండో––అమెరికా వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యవసాయాన్ని బలహీనపరుస్తాయని, భవిష్యత్తులో రైతులు తమ పంటల మార్కెట్ కోసం విదేశాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధ హామీ, ఉత్పత్తి వ్యయాల నియంత్రణ, వ్యవసాయానికి రక్షణాత్మక విధానాలు అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజా రవాణా రంగాన్ని బలహీనపరిచే చర్యలో భాగంగా ఆర్టీసీ డిపోలను పీపీపీ విధానంలో కార్పొరేట్లకు అప్పగించే ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజలకు అందుబాటులో ఉండే చవక మరియు భద్రతాయుత రవాణా సేవలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె స్పష్టం చేశారు. జిల్లా సమస్యలను ప్రస్తావిస్తూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె. మాబు మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, తాగునీటి పథకాలు, రహదారి అభివృద్ధి వంటి కీలక రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించడంలో విఫలమైందని విమర్శించారు. ప్రకటించిన అభివృద్ధి హామీలు అమలు దశకు చేరకుండా కాగితాలపైనే మిగిలిపోతున్నాయని అన్నారు. రైతులు, కార్మికులు, సామాన్య ప్రజల హక్కులను కాపాడేందుకు విస్తృత స్థాయిలో పోరాటాలు కొనసాగించాలని సమావేశం పిలుపునిచ్చింది. కేంద్ర––రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలని నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హనీఫ్, జి.వి. కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం. రమేష్, డి. సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నారి, సీఆర్‌పీలకు శిక్షణ





(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 16)

మండలంలో ఈ నారి, సీఆర్‌పీలకు ఎస్‌హెచ్‌జీ ఇన్కమ్ ప్రొఫైల్ మీద స్క్రీన్ పై పెద్దారవీడు మండలం ఏపిఎం కృపమ్మ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అలాగే అందరూ సిఆర్‌పిలతో యాప్ డౌన్లోడ్ చేయించి సిఆర్‌పిల కుటుంబ జీవనోపాదులు ఎంటర్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియం ఆర్ కృపమ్మ, యల్‌సి మూల వెంకిరెడ్డి, సిసిలు మోహన్‌రావు, సత్తార్, అకౌంటెంట్ భారతి, ఈనారి, టిఆర్పిలు, వివోఏలు, పాల్గొన్నారు. ప్రతి గ్రూపు సభ్యురాలి యొక్క కుటుంబ సంవత్సర ఆదాయం ఎంత వస్తుంది. ఆమె ఏమి జీవనోపాధి యాక్టివిటీ చేస్తుందని యాప్‌లో సర్వే చెయ్యాలి. ఈ సర్వే, ఈ నారీలు చేస్తారు. 10 గ్రూపులకు 1 ఈ నారీ ఉంటుందన్నారు. 1 ఈ నారీ క్రింద 100 కుటుంబాలు ఉంటాయి. ఆ 100 కుటుంబాలకు యాప్ లో సర్వే చేయాలన్నారు.

## రథోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)

పొదిలి పట్టణంలోని శ్రీ పార్వతీదేవి సమేత శ్రీ నిర్మమహేశ్వరస్వామి వారి రథోత్సవం అత్యంత వైభవంగా సోమవారం జరిగింది. ఈ వేడుకల్లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు పాల్గొన్నారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రథం వద్దకు చేరుకున్న ఆయన కొబ్బరికాయ కొట్టి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటిసి సభ్యులు వి సాయి రాజేశ్వరరావు, నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం వెంకట సుబ్బారెడ్డి, జి శ్రీనివాసులు, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, కొనకనమిట్ల ఎంపిపి మూరబోయిన మురళీకృష్ణ యాదవ్, కొనకనమిట్ల మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

## శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

శ్రీవారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించారు. శ్రీగిరి దేవస్థానం అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం, చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణతో పాటు భారత భాగవత భగవద్గీత రామాయణ శ్లోకాలను పద్యాలను గానం చేసారు. గాయని ఫణిదీప్తి అన్నమయ్య సంకీర్తనలను మృదు మధురంగా ఆలపించి భక్తులను అలరించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందచేశారు. ప్రతి ఆదివారం శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవన్ లో చిన్మయ మిషన్ తోడ్పాటుతో నిర్వహిస్తున్న శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో పాఠశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి కోరారు.



## రూ.4 కోట్ల అంచనాతో ఆర్‌అండ్‌బి రోడ్డుకు శంకుస్థాపన

### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, ఫిబ్రవరి 16)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని అత్యంత కీలకమైన చెరువు కట్టపై ఉన్న ఆర్ అండ్ బి రోడ్డు 4 కోట్ల రూపాయల అంచనాతో సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డు అభివృద్ధికి ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ నాలుగు కోట్ల రూపాయలతో ఈ రోడ్డును అభివృద్ధి చేయడం జరుగుతుందని త్వరలోనే మరిన్ని నిధులు ఈ రోడ్డుకు కేటాయించి మార్కాపురం చెరువును ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్, మార్కాపురం ఏఎంసి ఛైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, మాజీ ఏఎంసి ఛైర్మన్ గుంటక సుబ్బారెడ్డి, పట్టణ తెలుగుదేశం నాయకులు, ఆర్ అండ్ బి అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాయవరం రైల్వే స్టేషన్ వద్ద మహాశివరాత్రి పండుగ సందర్భంగా రైల్వే స్టేషన్ టాక్సీ స్టాండ్ యూనియన్ ఆధ్వర్యంలో రైల్వే ప్రయాణికులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## శివాలయం హుండీ ఆదాయం రూ.6,15, 782

### దర్శనాలు, అభిషేకాలు, చదివింపులు ద్వారా రూ.59,804



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 16)

పట్టణంలోని శ్రీ పార్వతీ దేవీ సమేత నిర్మమహేశ్వరస్వామి ఆలయం శివరాత్రి పండుగ సందర్భంగా హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం స్పెషల్ ఆఫీసర్ బి లీలా కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హుండీల ద్వారా రూ.6,15,782, దర్శనాలు, అభిషేకాలు, చదివింపుల రూపంలో మరో రూ.59,804లు వెరసి రూ.6,75,586లు ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ ఈఓ నర్రా నారాయణరెడ్డి, ఆలయ ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ఇతర సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాటు చేయాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 16)

స్వచ్ఛ ఆంధ్ర– స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనలో భాగంగా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబు నాయుడు వినుకొండ విచ్చేస్తున్న సందర్భంగా తగిన ఏర్పాట్లు చేయాలని, నరసరావుపేట రోడ్డులోని ఎన్‌ఎస్పి గ్రౌండ్ లో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాల్సి ఉందన్నారు. అనంతరం వినుకొండ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించనున్నారని వివరించారు. ఈ సమావేశంలో జిల్లా ఏరియా ఆసుపత్రుల కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసూన, ఆర్డీవో మధులత లతోపాటు, మున్సిపల్ చైర్ పర్సన్, షేక్ దస్తగిరి షకీలా, రన్నబ్, పోలీస్, ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్, మున్సిపల్, మెడికల్, ప్రభుత్వశాఖల అధికారులు పాల్గొన్నారు.



## శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో విశేష పుష్పాలంకరణ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 16)

ఒంగోలు కేశవ స్వామిపేట లోని శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం నందు మహాశివరాత్రి మహోత్సవంలో భాగంగా సోమవారం సాయంత్రం విశేష పుష్పాలంకరణతో వేషధారణలతో వాయిద్యాలతో నరనంది వాహన సేవ నగరోత్సవం పుర విధులలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవో రావేళ్ల శివశంకర్, కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ చైర్మన్ తూము సుబ్బారావు, శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కొప్పురావూరి సురేష్, తూము రాజేష్, తిప్పరపల్లి రవితేజ, కమిటీ సభ్యులను వేద పండితులు ఆశీర్వాదం అందించారు నగరోత్సవంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



